website:www.netinijam.com
తెలుగు దినపత్రిక
E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శక్రవారం 10-4-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:26 సంచిక:219 పేజీలు: 4 వెల: రూ.1/-

# కరోనా మృతుల దహనానికి మార్గదర్శకాలు

## –ఐదుగురు కటుంబ సభ్యులకే అనుమతి

హైదరాబాద్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): కరోనా వ్యాధితో చనిపోయిన వారి మృతదేహాల తరలింపునకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. చనిపోయిన వ్యక్తి మృతదేహం తరలించేందుకు ప్రత్యేక సిబ్బంది ఏర్పాటుకు నిశ్చయించింది. ఈ ప్రత్యేక సిబ్బంది ఇతర విధులకు హాజరుకాకుండా చర్యలకు ఆదేశించింది. బాడీని బ్యాగ్‌లో శ్మశానానికి తరలించే ముందు మృతదేహానికి శానిటైజ్ చేయాలని పేర్కొంది. మృతదేహాల తరలింపునకు ప్రత్యేక వాహనాలు వినియోగించాలంది. అంత్యక్రియలకు ఐదుగురికి మించి హాజరుకాకూడదని ఆదేశాలు జారీచేసింది.

# కరోనాపై ట్రంప్ రాజకీయాలు మానాలి

### ముందే హెచ్చరించలేదనడం సరికాదు
### ప్రజల ఆరోగ్యంపై ఇక దృష్టి పెట్టాలి
### వైరస్‌పై పోరులో ప్రపంచ దేశాలు ఏకం కావాలి
### చైనాతో కలసి అమెరికా పనిచేయాలి
### ప్రపంచ ఆరోగ్య సంస్థ డిజి డాక్టర్ టెడ్రోస్

జెనీవా,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): వైరస్‌తో రాజకీయాలు చేయడం మానుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరక్టర్ జనరల్... డాక్టర్ టెడ్రోస్ అధనమ్ గెబ్రియాసిస్ తెలిపారు. కరోనా వైరస్ గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ తమకు ఎటువంటి సమాచారాన్ని ఇవ్వలేదని,ఇందువల్లే అమెరికాలో ప్రస్తుత పరిస్థితులు నెలకొన్నాయని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విమర్శలు చేసిన నేపథ్యంలో..బుధవారం టెడ్రస్ మీడియాతో మాట్లాడారు. కరోనాపై పోరాటంలో భాగంగా ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాలని టెడ్రస్ విజ్ఞప్తి చేశారు. మీ ప్రజల క్షేమం గురించి మీరు ఆలోచిస్తే, పార్టీలు, ఐడియాలజీలకు అతీతంగా పనిచేయాలని, ఇది రాజకీయ పార్టీలకు ఇస్తున్న సందేశమని టెడ్రోస్ తెలిపారు. చైనాలో వైరస్ ప్రబలుతున్న విషయాన్ని తాము ముందుగానే చెప్పామని, గురువారంతో ఆ విషయాన్ని వెల్లడించి 100 రోజులు పూర్తి అవుతుందని టెడ్రోస్ అన్నారు. తఅయితే విలేకరుల సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ... ప్రపంచ ఆరోగ్య సంస్థకు ఖర్చు చేసే డబ్బులను ఆపేస్తామని ట్రంప్ అన్నారు. చైనాతో చాలా సన్నిహితంగా డబ్ల్యూమెచ్‌వో ఉంటోందని, అమెరికా దగ్గర డబ్బులు తీసుకుని, చైనాకు చేరువవుతోందని ట్రంప్ విమర్శించారు.కరోనా వైరస్ గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ తమకు ఎటువంటి సమాచారాన్ని ఇవ్వలేదని ట్రంప్ అన్నారు. ట్రంప్ వ్యాఖ్యలను టెడ్రోస్ కొట్టిపారేశారు. నిందారోపణలు విడిచిపెట్టి కరోనా వైరస్‌పై పోరాటంలో చైనాతో కలిసి పనిచేయాలని అమెరికాను టెడ్రోస్ కోరారు. డబ్ల్యూహెచ్‌వో మేనేజ్‌మెంట్‌ను ఆయన సమర్థించుకున్నారు. ఈ ప్రమాదకరమైన శత్రువుపై యుద్ధం చేయాలంటే అమెరికా, చైనా ఒకటి కావాలన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే అంశంపైనే రాజకీయ పార్టీల ఫోకస్ మొత్తం ఉండాలన్నారు. వైరస్‌ను రాజకీయం చేయవద్దు అన్నారు. ఇక జనం చావకూడదు అని మీరనుకుంటే, వైరస్‌పై వెంటనే రాజకీయ ఆరోపణలు మానేయాలని ట్రెడెస్ తెలిపారు.వైరస్‌తో రాజకీయాలు చేయడం మానుకోవాలని, మీ ప్రజల క్షేమం గురించి మీరు ఆలోచిస్తే, అప్పుడు పార్టీలు, ఐడియాలజీలకు అతీతంగా పనిచేయాలని, ఇది రాజకీయ పార్టీలకు ఇస్తున్న సందేశమని గెబ్రియాసిస్ తెలిపారు. నోవెల్ కరోనా వైరస్ గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎటువంటి సమాచారాన్ని ఇవ్వలేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విమర్శలు చేసిన నేపథ్యంలో.. టెడ్రస్ ఘాటుగానే స్పందించారు. కరోనాపై పోరాటంలో భాగంగా ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మా దగ్గర డబ్బులు తీసుకుని, చైనాకు చేరువవుతోందని ట్రంప్ విమర్శించారు. ఆ వ్యాఖ్యలను టెడ్రోస్ కొట్టిపారేశారు. నిందారోపణలు విడిచిపెట్టి కరోనా వైరస్÷ పోరాటంలో చైనాతో కలిసి పనిచేయాలని అమెరికాను టెడ్రోస్ కోరారు. డబ్ల్యూహెచ్‌వో మేనేజ్‌మెంట్‌ను ఆయన సమర్థించుకున్నారు. ఈ ప్రమాదకరమైన శత్రువుపై యుద్ధం చేయాలంటే అమెరికా, చైనా ఒకటి కావాలన్నారు. నిప్పుతో చెలగాటం ఆడటం మంచికాదన్నారు. మరణాల సంఖ్యను ప్రస్తావించిన ఆయన.. ఇది సరిపోదా అన్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

వైరస్‌కు శీతల వాతరణం అనుకూలమా?

వైరస్‌లు వేడి వాతావరణంలో ఉ ండలేవా? డిసెంబర్ నుంచి మే వరకు ఈ వైరస్‌లు వ్యాప్తి చెందుతాయా? చల్లటి వాతావరణంలోనే విజృంభిస్తాయా? అంటే అవుననే పరిశోధకులు అంటున్నారు. వైరస్ అత్యధికంగా వ్యాప్తి చెందుతున్న వాతావరణ పరిస్థితుల్ని అధ్యాయనం చేస్తే.. ఈ నిర్ణయానికే రావచ్చంటున్నారు.

కరోనా వైరస్‌లు మొత్తం ఏడు రకాలు ఉన్నాయి. వాటిలో నాలుగు సాధారణ శ్వాస సంబంధిత ఇబ్బందు లను కలగజేస్తాయి. ఇవి సీజనల్‌గానే వ్యాప్తి చెందుతున్న విషయాన్ని పరిశోధకులు కనిపెట్టారు. ప్రస్తుతం ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న వైరస్ కూడా సీజనల్‌గానే వ్యాప్తి చెందిందని భావిస్తున్నారు. సాధారణంగా వ్యాప్తి చెందే నాలుగు రకాల కరోనా వైరస్ సోకిన కేసుల్లో పెద్దవాళ్లలో తొమ్మిది, పిల్లల్లో 20 శాతం వరకు మాత్రమే వైద్యుల చికిత్స అవసరం పడుతుంది. ఈ నాలుగు వైరస్‌లు ఎక్కువగా డిసెంబర్ నుంచి మే నెలల మధ్యనే వ్యాప్తి చెందుతున్నాయి.



రాష్ట్రంలో వరిధాన్యం సేకరణపై గురువారం హైదరాబాద్‌లో సమీక్షించిన మంత్రులు నిరంజన్ రెడ్డి,గంగుల కమలాకర్,పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి

# ధాన్య కొనుగోళ్లలో సామాజిక దూరం

### కరోనా నేపథ్యంలో సర్కార్ సూచనలు పాటించాలి
### ధాన్యం కొనుగోళ్లపై మంత్రుల సమీక్ష

హైదరాబాద్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): తెలంగాణలోని దాదాపు అన్నిజిల్లాల్లో ధాన్యం కొనుగోలు ముమ్మరంగా జరుగుతోంది. గ్రామాల్లో కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రభుత్వం కొనుగోలుచేస్తోంది. ఈనేపథ్యంలో రైతులు, కార్మికులు, సిబ్బంది కరోనా బారిన పడకుండా ఉండేందుకు సామాజిక దూరం పాటించాలని మార్కెటింగ్‌శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, పౌరసరఫరాలశాఖ గంగుల కమలాకర్ విజ్ఞప్తిచేశారు. కరోనా నేపథ్యంలో ప్రభుత్వ సూచనలు పాటించాలని అన్నారు. రైతుల వద్ద ఉన్న ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తామన్నారు. గురువారం హాకాభవన్‌లో ధాన్యం కొనుగోళ్లు, భవిష్యత్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రత విషయంలోనూ, వసతుల కల్పనలో రాజీపడొద్దన్నారు. వరికోతలను బట్టి దశల వారీగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకూ రాష్ట్రంలో 713 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్టు తెలిపారు. వారం రోజుల్లో వరికోతలు ఊపందుకుంటాయి. ధాన్యం అమ్ముకునేందుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాల శాఖలు సమన్వయంతో పనిచేసి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు , కొనుగోలు కేంద్రాల సక్రమపనితీరుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన వరిసాగు పెంచే చర్యలను అధ్యయనం చేయడానికి ఏపీసీ అండ్ సెక్రటరీ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం సమీక్షా సమావేశంలో చెప్పినట్టు తెలిపారు. ఈ విషయంలో రాష్ట ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ సలహాను కమిటీ తీసుకోవాలన్నారు. మిల్లుల మిల్లింగ్ సామర్థ్యం, నిల్వ సామర్థ్యం పెరగడం, బియ్యం మిల్లింగ్ పరిశ్రమకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని మంత్రులు తెలిపారు. ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు విషయంలో నిపుణుల సేవలను వినియోగించుకుని బియ్యం మిల్లింగ్ పరిశ్రమ, రాష్ట్రంలో ఆహార పక్రియ పరిశ్రమను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేవంలో పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చరిత్రలో నేటినిజం



కం॥ మనదగు భారత దేశ
మ్మును పారిశ్రామికముగ ముందుకు నడుపన్
"ఘనశ్యామదాసు బిర్లా"
యొనరించిన కృషికి శిరమునూపెను జగమే

(ఏప్రిల్ 10 జీ.డీ.బిర్లా జయంతి...)

–రాధశ్రీ
సెల్: 9494481210



# ఇద్దరు మహిళా డాక్టర్లపై దాడి: వ్యక్తి అరెస్ట్

న్యూఢిల్లీ,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): ఇద్దరు మహిళా డాక్టర్లపై దాడికి పాల్పడిన 44 ఏళ్ల వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఢిల్లీలోని సప్దర్ జంగ్ ఆసుపత్రి అత్యవసర విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు మహిళా డాక్టర్లు బుధవారం రాత్రి గౌతం నగర్‌లో పండ్లు కొనడానికి వెళ్లారు. అయితే వారి వల్లే కరోనా వ్యాప్తి జరుగుతుందని ఇంటి పక్కనే ఉండే 44 ఏళ్ల వ్యక్తి వాదనకు దిగాడు. మహిళా డాక్టర్లు ఎంత వారించినా వినకుండా అసభ్య పదజాలంతో తిడుతూ దాడికి పాల్పడ్డాడు. మేమిద్దరం పండ్లు కొనడానికి వచ్చినప్పుడు దూరంగా ఉండండి అంటూ గట్టిగా అరిచాడు. కరోనా వైరస్‌ను వ్యాప్తి చేస్తున్నామని ఆరోపిస్తూ దాడికి పాల్పడ్డాడు’ అని మహిళా డాక్టర్లు తెలిపారు. ఇద్దరు మహిళా డాక్టర్ల ఫిర్యాదు మేరకు పోలీసుకు కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేశారు.

# కాశ్మీర్‌లో దారుణ ఘటన

### మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం

శ్రీనగర్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): ఒకవైపు ప్రపంచమంతా కరోనా కల్లోలంతో భయకంపితులవుతున్న వేళ జమ్మూ కశ్మీర్‌లో దారుణం చోటు చేసుకుంది. మూడేళ్ల చిన్నారిపై పొరుగింటి వ్యక్తి. అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ దారుణ ఘటన రాంబన్ జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాంబన్ జిల్లాకు చెందిన మూడేళ్ల చిన్నారి బుధవారం ఇంటి ముందుకు అడుకుంటు ండగా.. పవన్ సింగ్(18) అనే పొరుగింటి యువకుడు ఆమెను ఇంట్లోకి తీసుకెళ్లాడు. అనంతరం ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. చిన్నారి ఏడుపులు వినపడడంతో ఆమె తల్లి ఇంట్లోకి వెళ్లి చూడగా.. చిన్నారి అపస్మారక స్థితిలో పడిఉంది. ఆమెను వెంటనే అస్పత్రికి తరలించారు. చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పవన్ సింగ్‌ని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. చిన్నారిని వైద్యపరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించామని, రిపోర్ట్ ఆధారంగా తదుపరి విచారణ చేపడుతామని పేర్కొన్నారు.

# అనుమానాస్పదంగా టివి నటి శాంతి మృతి

హైదరాబాద్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): టీవీ యాంకర్, సీరియల్ నటి శాంతి( విశ్వశాంతి) అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డి గూడ ఇంజనీర్స్ కాలనీలోని తన నివాసంలో గురువారం ఆమె శవమై కనిపించారు. గత నాలుగు రోజులుగా శాంతి తన గదిలో నుంచి బయటకు రాకపోవడంతో అపార్ట్‌మెంట్ వాసులకు అనుమానం వచ్చింది. దీంతో పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. శాంతి మృతి చెందిన విషయాన్ని గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శాంతి ఇంట్లో తనిఖీలు చేసి ఆమె ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించామని, నివేదిక ఆధారంగా విచారణ చేపడతామని పోలీసులు పేర్కొన్నారు. కాగా శాంతి మూడేళ్లుగా తమ అపార్ట్‌మెంటులో నివాసముంటోందని అపార్ట్‌మెంటు వాసులు చెబుతున్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థపై లాక్‌డౌన్ ప్రభావం తీవ్రం

### ఆర్థిక పరిస్థితులను తారుమారు చేసిన కరోనా మహమ్మారి
### లాక్‌డౌన్ నేపథ్యంలో ఆర్‌బీఐ నివేదిక విడుదల
### కేంద్రం మరో ఉద్దీపనకు రెడీ అవుతోందన్న సమాచారం

ముంబై,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): కోవిడ్–19 భవిష్యత్‌లో ఆర్థిక వ్యవస్థను వెంటాడే ముప్పు వంటిదేనని ఆర్‌బీఐ పేర్కొంది. దేశ ఆర్థిక వ్యవస్థపై లాక్‌డౌన్ ప్రభావం నేరుగా ఉంటుందని స్పష్టం చేసింది. అంతర్జాతీయ స్థాల ఆర్థిక పరిస్థితులను కరోనా మహమ్మారి తారుమారు చేసిందని పేర్కొంది. అంతర్జాతీయ ఉత్పాదకత, సరఫరా వ్యవస్థలు, వర్తకం, పర్యాటక రంగానికి తీవ్ర ఆటంకాలు ఎదురవుతాయని కేంద్ర బ్యాంక్ వెల్లడించిన ద్రవ్య విధాన నివేదికలో పేర్కొంది. కరోనా కట్టడికి విధించిన మూడు వారాల లాక్‌డౌన్ 16వ రోజులో అడుగుపెట్టిన క్రమంలో ఆర్‌బీఐ నివేదిక విడుదలైంది. ఇప్పటికే మందగమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ లాక్‌డౌన్‌తో మరింత దిగజారింది. కోవిడ్–19 వ్యాప్తికి ముందు 2020–21లో వృద్ధిరేటు రికవరీ ఆశాజనకంగా ఉండగా మహమ్మారి ప్రభావంతో ఇది తారుమారైందని ఆర్‌బీఐ పేర్కొంది. కరోనా మహమ్మారి వ్యాప్తి, దాని తీవ్రతను అంచనా వేస్తున్నామని..లాక్‌డౌన్‌ల కారణంగా 2020లో ప్రపంచ ఉత్పాదకత పడిపోవడం వృద్ధి అంచనాలపై పెనుప్రభావం చూపుతుందని ఆర్‌బీఐ తెలిపింది. 2019–20లో భారత వృద్ధి రేటు 5 శాతం ఉంటుందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రియల్ జీడీపీ వృద్ధి రేటు 5.5 శాతంగా ఆర్‌బీఐ అంచనా వేసింది. ద్రవ్యోల్బణం రాబోయే రోజుల్లో తమ అంచనాలకు లోబడే ఉంటుందని పేర్కొంది. 2020 కేలండర్ సంవత్సరంలో కోవిడ్–19 ప్రభావంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి ప్రవేశిస్తుందని ఆర్‌బీఐ హెచ్చరించింది.

సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు రాయితీలు?

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అతి త్వరలోనే రూ.లక్ష కోట్లకు పైగా విలువైన ఆర్థిక ఉద్దీపన పథకాన్ని ప్రకటించనుందని సమాచారం. సూక్ష్మ, మధ్య తరహా వ్యాపారాలకు వడ్డీ రాయితీలు, స్థిరాస్తి రంగానికి మినహాయింపులు, ప్రభుత్వరంగ బ్యాంకుల్లో పునర్ మూలధన సమీకరణకు ప్యాకేజీలో ప్రాధాన్యం ఉంటుందని బ్యాంక్ ఆఫ్ అమెరికా సెక్యూరిటీస్ తెలిపింది. ఆర్థిక వ్యవస్థపై కొవిడ్–19 మహమ్మారి ప్రభావం తగ్గించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ.1.75 లక్షల కోట్ల విలువైన ఆర్థిక ఉద్దీపన పథకాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. వ్యక్తులు, బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవడమే లక్ష్యంగా ఈ ప్యాకేజీ ఉంది. బ్జడెట్‌లో ప్రకటించిన మొత్తమూ పథకంలో ఉందని ఎస్‌బీఐ ఆర్థిక వేత్తలు అన్నారు. కొత్తగా ఇచ్చింది రూ.70వేల కోట్లేనని పేర్కొన్నారు. ఆర్థిక లోటు, ద్రవ్యోల్బణం ఆందోళనపై నరేంద్రమోదీ సర్కారు దృష్టిపెట్టిందని వెల్లడించింది. ఆర్థిక వ్యవస్థ పుంజుకోవడానికి ఉద్దీపన, పడిపోతున్న వృద్ధిరేటుపై అధిక ఆర్థిక లోటు నడుమ ఎంపిక చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. చిన్న పరిశ్రమలు చెల్లించాల్సిన రుణాలపై ఏడాది వరకు 2 శాతం రాయితీ ఇస్తే జీడీపీలో 0.1 శాతం ఖర్చవుతుందని బ్యాంక్ ఆఫ్ అమెరికా సెక్యూరిటీస్ తెలిపింది. గృహ రుణాలపై రాయితీలు డిమాండ్‌కు ఊతమిస్తాయని వెల్లడించింది. జీడీపీలో 0.75 శాతానికి సమానంగా బ్యాంకుల్లో మూలధన సమీకరణ చేస్తే మొండి బకాయిల స్థాయి తగ్గుతుందని పేర్కొంది. రెండు ఉద్దీపనలకు తోడు కేంద్రానికి ఆదాయం తగ్గితే 2021 ఆర్థిక ఏడాదికి ఆర్థికలోటు జీడీపీలో 4.8 శాతానికి చేరుతుందని ఆ సంస్థ అంచనా వేసింది. బ్జడెట్ లక్ష్యాల కన్నా ఇది 1.30 శాతం ఎక్కువని తెలిపింది. వృద్ధిరేటుకు ఊతమిచ్చేందుకు ఆర్బీఐ.. జూన్, అక్టోబర్లో వడ్డీరేట్లలో 0.25 శాతం కోత విధిస్తుందని అంచనా వేస్తున్నామని తెలిపింది. జూన్ త్రైమాసికానికి జీడీపీ 2.5 శాతానికి తగ్గుతుందని తెలిపింది.

# దేశంలో ఇప్పటి వరకు 5734 పాజిటివ్ కేసులు

### కరోనా వైరస్ బారిన పడి 166 మంది మృతి

న్యూఢిల్లీ,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): భారత్‌లో గడిచిన 24 గంటల్లో 549 కరోనా పాజిటివ్ కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ లవ్ అగర్వాల్ వెల్లడించారు. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా కరోనా వైరస్ బారిన పడి 166 మంది మృతి చెందినట్లు ఆయన తెలిపారు. బుధవారం ఒక్కరోజే 17 మంది చనిపోయారు. మొత్తంగా దేశంలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 5734కు చేరిందని అగర్వాల్ పేర్కొన్నారు. ఈ వైరస్ బారి నుంచి 473 మంది కోలుకుని డిశ్చార్జి అయ్యారు.

పీపీఈ కిట్లు, మాస్కులు, వెంటిలేటర్లను ఆయా ంరాష్ట్రాలకు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. దేశంలోనే 20 మ్యానుఫ్యాక్చరర్స్ కంపెనీలు పీపీఈ కిట్లను తయారు చేస్తున్నాయని అగర్వాల్ తెలిపారు. 1.7 కోట్ల పీపీఈ కిట్లకు, 49 వేల వెంటిలేటర్లకు ఆర్డర్స్ ఇచ్చామన్నారు. రైల్వే విభాగంలో 2,500 మంది డాక్టర్లు, 35 వేల పారామెడికల్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఇండియన్ రైల్వేస్‌లో 80 వేల ఐసోలేషన్ బెడ్లను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వీటి కోసం 5 వేల కోచ్‌లను ఉపయోగించారు. ఇదిలావుంటే గడిచిన నెల నుంచి నెలన్నర మధ్య దేశంలో కరోనా వైరస్ టెస్ట్ పాజిటివిటీ రేటు 3 నుంచి 5 శాతం మధ్య ఉన్నట్టు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఐసీఎంఆర్ గురువారం తెలిపింది. ఇది గణనీయంగా పెరగలేదని పేర్కొంది. దేశంలో ఇప్పటి వరకు 1,30,000 కరోనా వైరస్ పరీక్షలు జరిగాయని, వీటిలో 5,734 నమూనాలు పాజిటివ్‌గా తేలాయని ఐసీఎంఆర్ వివరించింది. దేశంలో కరోనా రోగుల సంఖ్య రోజురోజుకు మరింత పెరుగుతోంది. కోవిడ్ కేసులు, మరణాలపై వూహాగానాలకు తెరదించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన గత 24 గంటల్లో 540 కేసులు నమోదయ్యాయి. అలాగే, 17 మంది మృతి చెందారు. దేశంలో ఇప్పటి వరకు 6,276 కేసులు నమోదు కాగా, వీటిలో 5519 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. 571 మంది కోలుకున్నారు. 186 మంది మృత్యువాత పడ్డారు.

రాజస్థాన్‌లో ఇవాళ కొత్తగా మరో 47 కరోనా వైరస్ కేసులు నమోదైనట్టు రాష్ట్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా కొవిడ్–19 బారిన పడిన వారి సంఖ్య 430కి చేరినట్టు తెలిపింది. జైపూర్ నుంచి అత్యధికంగా 11 కేసులు నమోదు కాగా.. బన్స్వారా నుంచి ఇద్దరు, జైసల్మేర్ నుంచి ఐదుగురు, ఝుంఝును నుంచి ఏడుగురు, జోధ్‌పూర్ నుంచి ముగ్గురు, బర్మేర్ నుంచి ఒకరు, టోంక్, జల్వార్ నుంచి ఏడుగురు చొప్పున కొవిడ్–19కి గురైనట్టు అధికారులు వెల్లడించారు. మరోవైపు దేశ వ్యాప్తంగా గత 24 గంటల్లో 540 కోవిడ్–19 కేసులు నమోదైనట్టు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఇవాళ వెల్లడించింది. వీటితో కలిపి భారత్‌లో మొత్తం కరోనా కేసులు 5,734కు చేరినట్టు తెలిపింది.

# దశాబ్దపు కనిష్టానికి పెట్రోలియం ఉత్పత్తుల అమ్మకాలు

హైదరాబాద్: ఏప్రిల్ 9 కరోనా వైరస్ వ్యాప్తిని నిరోధించేందుకు చేపట్టిన లాక్‌డౌన్ ప్రభావం అన్నిటికన్నా ఎక్కువగా ఇంధన వినియోగంపై పడుతున్నది.

కశ్మీర్ మొదలుకుని కన్యాకుమారి వరకు ప్రజలను రోడ్ల మీదకు రావద్దని నిషేధం విధించిన ఫలితంగా దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ అమ్మకాలు గణనీయంగా పడిపోయి దశాబ్దకాల కనిష్టానికి చేరుకున్నాయి. మొత్తంగా చూస్తే పెట్రోలియం ఉత్పత్తుల వినిమయం 17.79 శాతానికి అంటే 16.08 మిలియన్ టన్నులకు పడిపోయింది. ఇక డీజిల్ డిమాండ్ 24.23 మి?లియన్ టన్నులకు, అంటే 5.65 మిలియన్ టన్నులకు పడిపోయింది.

లారీలు, రైళ్లు ఆగిపోవడమే ఇందుకు కారణం. ఇక పెట్రోల్ సేల్స్ 16.37 శాతానికి, అంటే 2.15 మిలియన్ టన్నులకు పడిపోయాయి. గరిష్టస్థాయిలో కార్లు, టూవీలర్లు కదలకపోవడమే ఇందుకు కారణం.

# ఏడాదిపాటు కర్నాటక ఎమ్మెల్యేలీ జీతాల్లో కోత

### 30శాతం కరోనాపై పోరకు విరాళం

బెంగళూరు,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ):కర్నాటక క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకున్నది. కరోనాపై పోరాటంలో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో కోత విధించనున్నారు. నెల జీతంలో 30 శాతం కోత విధించనున్నట్లు క్యాబినెట్ పేర్కొన్నది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లకు ఇది వర్తిస్తుంది. ఏడాది కాలం పాటు ఈ కోత ఉంటుందని సీఎం యడ్యూరప్పా తెలిపారు. దీని వల్ల 16 కోట్లు ఆదాకానున్నట్లు చెప్పారు. ప్రతిపక్ష నేత సిద్ధరామయ్యతో సంప్రదింపులు జరిపిన తర్వాతనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం యడ్డీ చెప్పారు. ఇటీవలే కేంద్ర క్యాబినెట్ కూడా ఇలాంటి కీలక నిర్ణయమే తీసుకున్నది. ఎంపీల జీతాల్లో 30 శాతం కోత విధించనున్నది. ఇక ఎంపీల్యాడ్స్ నిధులను కూడా రెండేళ్ల పాటు బహిష్కరించనున్నారు.

# జంటనగరాల్లో పలుచోట్ల వర్షం



హైదరాబాద్,ఏప్రిల్9: హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో పలుచోట్ల వర్షం పడుతుంది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, తిరుమలగిరి, జేబీఎస్, కార్ఖానా, ప్యాట్నీ, బేగంపేట, చిలకలగూడ, ఉప్పల్ తదితర ప్రాంతాల్లో వర్షం కురుస్తుంది.

తెలంగాణకు రాగల మూడు రోజులు వర్ష సూచన ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఓ మోస్తారు నుంచి వడగండ్ల వానలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. తూర్పు మధ్యప్రదేశ్‌ను ఆనుకుని ఉన్న చత్తీస్‌గఢ్ ప్రాంతాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం నుండి దక్షిణ తమిళనాడు వరకు విదర్భ, తెలంగాణ, రాయలసీమ మీదుగా 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతున్నట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది.

# టీఎస్ఆర్జేసీ సెట్–2020ని వాయిదా

హైదరాబాద్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్ర గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీఎస్ఆర్జేసీ సెట్–2020ని వాయిదా వేస్తున్నట్లు గురుకుల విద్యాలయాల సంస్థ ఒక ప్రకటనలో పేర్కొన్నది. తెలంగాణలోని 35 గురుకుల జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం గురుకుల విద్యాలయ సంస్థ ప్రతి ఏడాది ఈ పరీక్షను నిర్వహిస్తుంది. 2020–21 విద్యా సంవత్సరానికి సంబంధించి 2020, మే 10న పరీక్ష నిర్వహించాలని గతంలో నిర్ణయించారు. అయితే దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ అమల్లో ఉండటం, ఈ లాక్‌డౌన్ ఎప్పటివరకు కొనసాగు తుంది అనే విషయంలో స్పష్టత లేకపోవడం లాంటి పరిణామాల నేపథ్యంలో పరీక్షను వాయిదా వేయాలని అధికారులు నిర్ణయించారు. అయితే ఈ ప్రవేశ పరీక్షను తిరిగి ఎప్పుడు నిర్వహించేది లాక్‌డౌన్ తర్వాత ప్రకటించనున్నట్లు తెలిపారు. అయితే, ఈ ప్రవేశపరీక్ష కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 15 చివరి తేదీ కాగా.. దాన్ని మే 1 వరకు పొడిగిస్తున్నట్లు వెల్లడించారు.

# మహిళాభ్యున్నతికి సోపానం...

నేటినిజం

శుక్రవారం 10-4-2020

సమాజ సహకారం మహిళాభ్యున్నతికి సోపానంలాంటిది. మన చట్టసభల్లో పురుషులకు దీటుగా ప్రాతినిధ్యం కొరవడటం ప్రతిబంధకవౌతోంది. వారి భాగస్వామ్యం, వాయిస్ పెరిగితేనే ఫలవంత చర్చకు దారితీస్తుంది. మహిళలకు రాజకీయాధికారం వస్తే సమాజం ఆర్థికంగా, విద్యాపరంగా మరింత ఎదుగుతుంది. చట్టసభల్లో ప్రతిచోటా వారికున్న రిజర్వేషన్లు పెంపుదల, ఆచరణాత్మక చూపటం పాలకులు, ప్రభుత్వాల సంకల్పమైతే మహిళాభ్యుదయం ద్విగుణీకృతవౌతుంది. అలాగే ఆర్థికంగా సమాన వాటాను దక్కించుకునేందుకు మహిళాలోకం ప్రయత్నించాలి. వీటన్నింటికితోడు మహిళలు వారికున్న హక్కులపై సంపూర్ణ అవగాహన పెంచుకోవాల్సి ఉంది. చట్టాలపరంగా చూస్తే ఇటీవల నిర్భయ, దిశ చట్టాల అమలు ఇకనైనా పదునెక్కాలని మహిళామణులు గట్టిగా నినదించటం, సమాజంలోని విజ్ఞులందరూ నిర్భయ, దిశ ఉదంతాలను ముక్తకంఠంతో ఖండించడం ప్రత్యేకించదగ్గ పరిణామం. ఇప్పుడే వెలుగులోకి వచ్చిన దిశ చట్టం అమలుపై పలువురు ఎదురుచూడటాన్ని గమనిస్తూనే ఉన్నాం. ఈ చట్టాలతోపాటు అసలు మహిళలపై జరిగే అకృత్యాలు, కాపాడుకోవడంతోపాటు తెగింపుప్రదర్శన ఎల్లప్పుడూ వారిని కంటికి రెప్పలా కాపాడుతుంది. సమాజంలో ఎదురవుతున్న అకృత్యాలు, ఆగడాలను ధైర్యంగా మహిళలు ఎదుర్కొనటాన్ని మనం చూడగలుగుతున్నాం. అయితే ఇవి ఇంకా ఇంకా పెరగాల్సి ఉంది. స్వీయ రక్షణతోపాటు మహిళలు తమకిష్టమైన విద్య, పరిశోధన ఇత్యాది రంగాల్లో రాణించి మేధోశక్తిని చాటాలన్నది అందరి మాట. ప్రభుత్వపరంగా మహిళల రక్షణకు, వారి అభ్యున్నతికి నేరాలపై ఉన్న చట్టాలు, సెక్షన్లపై ఇప్పుడిప్పుడే పత్రికలు, ప్రసారమాధ్యమాల ద్వారా ఎంతో తెలుసుకోగలుగుతున్నారు. అవసరమైనచోట, అవసరమైన సందర్భంలో తమ శక్తియుక్తులను మహిళలు ప్రదర్శించాలి. తమ గౌరవాన్ని తీసుకుంటున్న చర్యల్లో ఎంతో మార్పు వచ్చింది. ప్రతి ఒక్కరి ఆలోచనల్లోనూ పురోగతి కన్పిస్తోంది. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా ఉదాహరణకు.. అందరూ మహిళలే నడిపే రైళ్లు, పనిచేసే రైల్వేస్టేషన్లకు శ్రీకారం చుట్టడం గొప్ప ముందడుగుగా అభివర్ణిస్తున్నారు. లేచింది మహిళాలోకం అన్న చందంగా ఈ కార్యక్రమాలు రూపొందడం శుభసూచికమే. ఇక ఉద్యమాల్లో సైతం వారి భాగస్వామ్యం ఎంతో పెరగడమూ పేర్కొనదగినదే. అలాగే కోర్టుల పరంగానూ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వడమూ మంచి పరిణామమే. గతానికి భిన్నంగా సైన్యంలో మహిళా కమాండర్ల నియామకానికి సుప్రీంకోర్టు జెండా ఊపడం వారి అభివృద్ధి దిశగా పయనించేందుకు మార్గమేర్పడింది. సైన్యంలో మహిళా అధికారులకు కమాండర్లుగా అవకాశమిచ్చి తీరాల్సిందేనని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. తద్వారా సైన్యంలో కొనసాగుతున్న లింగ వివక్షకు అత్యున్నత న్యాయస్థానం తెరదించింది.

## మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్య మృతి

### అనారోగ్యంతో ఇంట్లోనే కన్నుమూత

### సంతాపసం ప్రకటించిన సిఎం కెసిఆర్, మంత్రులు

ఆసిఫాబాద్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): సిర్పూర్ టీ మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్య(68) గురువారం ఉదయం ఆయన స్వగృహంలో కన్నుమూశారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతన్నారు. తెలంగాణ కోసం పని చేసిన ఉద్యమ నాయకుడిగా 2009, 2011 సంవత్సరంలో టీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. 2014వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థి కోనేరు కోనప్ప చేతిలో ఓటమి పాలయ్యారు. ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్న సమ్మయ్య మృతితో స్థానిక ప్రజలు ఇంటికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్య మృతిపట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సమ్మయ్య పరిస్థితి విషమించడంతో నేడు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ కావేటి సమ్మయ్య సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సమ్మయ్య మృతిపట్ల పలువురు మంత్రులు సంతాపం ప్రకటించారు. మంత్రులు హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి సంతాపం తెలిపారు.

## ఎపిలో సత్ఫలితాలు ఇస్తున్న కరోనా చర్యలు

### ఒక్క కొత్త కేసూ నమోదు కాలేదని ప్రకటన

అమరావతి,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గురువారం మధ్యాహ్నం వరకు కోవిడ్-19 కేసులు కొత్తవి నమోదు కాలేదు. గడిచిన రాత్రి నుంచి రాష్ట్రంలో కొత్తగా కోవిడ్-19 కేసులు నమోదు కాలేదని రాష్ట్ర నోడల్ అధికారి అర్జా శ్రీకాంత్ తెలిపారు. బుధవారం రాత్రి 6 గంటల నుంచి ఈ రోజు ఉదయం 9 గంటల వరకు 217 శాంపిల్స్‌ను పరీక్షించినట్లు తెలిపారు. అన్ని శాంపిల్స్‌లలో ఒక్క కేసు కూడా పాజిటివ్‌గా తేలలేదన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 348 కోవిడ్-19 పాజిటివ్ కేసులు నమోదైనట్లు శ్రీకాంత్ తెలిపారు. కరోనా వైరస్ కట్టడికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నా యన్నారు. దీంతో రాష్ట్రంలో కరోనా కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. గడచిన 12 గంటల్లో ఏపీలో ఒక్క కరోనా పాజిటివ్ కేసు నమోదు కాలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 348 కరోనా కేసులు నమోదయ్యాయి. వీరిలో 90 శాతం మంది ఢిల్లీ నుంచి వచ్చిన వారే ఉండడం గమనార్హం. ఢిల్లీకి వెళ్లొచ్చిన 1000 మంది ప్రయాణికులతో పాటు వారితో కాంటాక్ట్ అయిన 2500 మందికి కరోనా పరీక్షలు నిర్వహిం చారు. మొత్తంగా ఇప్పటివరకు 7,155 మందికి పరీక్షలు నిర్వహించగా 348 మందికి పాజిటివ్ నిర్ధారణ అయింది. కరోనా నుంచి కోలుకుని 9 మంది డిశ్చార్జ్ అయ్యారు. రాష్ట్రంలో కోటి 42 లక్షల కుటుంబాలకు సర్వే పూర్తి చేశారు. 6289 మందికి అనారోగ్య సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. వారిలో 1750 మంది స్వీయ నిర్బంధంలో ఉంచారు. రోజుకు వెయ్యి మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.

## కరోనాపై మానవతా దృక్పథంతో పోరు

### అమెరికాకు మందుల సరఫరాపై ప్రధాని ట్వీట్

న్యూఢిల్లీ,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): కరోనాపై పోరాటానికి మానవతా దృక్పథంతో భారత్ చేయగలిగిన సాయమంతా చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కరోనా వైరస్‌ను కట్టడి చేసే యాంటి మలేరియా డ్రగ్ హైడ్రాక్సీక్లోరోక్విన్ కావాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత్‌ను అడిగిన విషయం తెలిసిందే. అమెరికా కోరిక మేరకు భారత్ క్లోరోక్విన్ మాత్రలను ఆ దేశానికి సరఫరా చేసింది. దీనిపై ట్రంప్ స్పందిస్తూ... అసాధారణ పరిస్థితుల్లో స్నేహితుల మధ్య మరింత సహకారం అవసరమని అన్నారు. హైడ్రాక్సీక్లోరోక్విన్‌పై నిర్ణయం తీసుకున్న భారత్‌కు, ఆ దేశ ప్రజలకు కృతజ్ఞతలు చెబుతున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. దీనిపై ప్రధాని మోదీ ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ... విపత్కర పరిస్థితులే మిత్రులను మరింత దగ్గర చేస్తాయన్నారు. భారత్-అమెరికా సంబంధాలు ఇదివరకు ఎన్నడూ లేనంతగా మరింత బలపడుతున్నాయన్నారు. కోవిడ్‌పై పోరాటానికి భారత్ చేయగలినంతా చేస్తుందన్నారు. కరోనా వైరస్‌ను కలికికట్టుగా ఎదుర్కొంటూ విజయం సాధిద్దామని పేర్కొన్నారు.

## ఒడిషాలో నెలఖారు వరకు లాక్‌డౌన్

### కరోనా కట్టడికి కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం

### కేబినెట్ ఆమోదంతో లాక్‌డౌన్ పొడిగింపు

భువనేశ్వర్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): ఒడిశా రాష్ట్ర ప్రభుత్వం లాక్‌డౌన్‌ను పిరియడ్‌ను పొడిగించింది. కేంద్ర నిర్ణయంతో సంబంధం లేకుండా రాష్ట్రంలో కరోనా అ1దుపునకు కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. దీనికి లాక్‌డౌన్ మాత్రమే మందని ప్రభుత్వం బావిస్తోంది.

ఈ నెల 14 వరకు ఉన్న లాక్‌డౌన్ పిరియడ్‌ను మరో 15 రోజులు పెంచుతూ ఆ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. సీఎం నవీన్ పట్నాయక్ అధ్యక్షతన ఐదుగురు సీనియర్ మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలకు సంబంధించి ఆమోదం తెలుపుతూ మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. కోవిడ్-19పై పోరాటానికి, కరోనా వైరస్ వ్యాప్తి నివారణకు లాక్‌డౌన్ పిరియడ్‌ను పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం నవీన్ పట్నాయక్ తెలిపారు. ఒడిశాలో ఈ నెల 30వ తేదీ వరకు లాక్‌డౌన్ కొనసాగనున్నట్లు వెల్లడించారు. కోవిడ్-19పై పోరాటంలో ప్రజల క్రమశిక్షణ, త్యాగం తమకు మరింత బలాన్ని ఇస్తుందని అన్నారు. రాష్ట్రానికి విమాన, రైలు సర్వీసులను నడుపొద్దని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించినట్లుగా తెలిపారు. అదేవిధంగా ఒడిశా వ్యాప్తంగా జూన్ 17 వరకు అన్ని విద్యాసంస్థలు బంద్ పాటించనున్నట్లు పేర్కొన్నారు. కాగా దేశంలో లాక్‌డౌన్‌ను పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్న తొలి రాష్ట్రం ఒడిషాగా నిలిచింది.

## డాక్టర్ దంపతులు సహా ఆరుగురికి కరోనా

భోపాల్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): మధ్రప్రదేశ్ లో డాక్టర్ దంపతులు సహా ఆరుగురికి కరోనా పాజిటివ్ గా నిర్ధారణ అయింది. హోసంగాబాద్ లోని ఇటర్షి ప్రాంతంలో డాక్టర్‌కు , ఆయన భార్యకు మరో నలుగురికి పరీక్షలు నిర్వహించగా కరోనా పాజిటివ్ అని తేలింది. వారందరిని హోం క్వారంటైన్ లో ఉంచారు. వారు ఎవరెవరిని కలిశారో..ఎవరెవరితో టచ్ లో ఉన్నారో వారందరి వివరాలు సేకరించి..వారిని కూడా క్వారంటైన్ కు తరలిస్తామని హోసంగాబాద్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ జైశని తెలిపారు.

ప్రతీ రోజు నమస్తే తెలంగాణ తాజా వార్తలు కథనాలు కోసం ఈ లింక్ ను క్లిక్ చేసి .. టెలిగ్రామ్యాప్ ను సబ్ స్క్రైబ్ చేసుకోగలరు..

# విద్యార్థులు ఆందోళనలకు గురికావద్దు

హైదరాబాద్, ఏప్రిల్9:లాక్‌డౌన్ ఎంతకాలం కొనసాగుతుందో తెలియదు. ఒకేసారి లాక్‌డౌన్ ఎత్తేయరాదంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే ప్రపంచాన్ని హెచ్చరించింది. ప్రధాని మోడీ కూడా ఇదే అభిప్రాయం వెల్లడించారు. కరోనా కట్టడికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా లాక్‌డౌన్ ఎత్తేస్తే పరిణామాలు విపరీతంగా ఉంటాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. మొత్తంగా కరోనా కారణంగా ప్రపంచమే స్తంభించిపోయింది. ఈ దశలో విద్యార్థుల్లో, వారి తల్లిదండ్రుల్లో సహజంగానే ఆందోళన నెలకొంది. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెల కొంది. దీనిపై దేశవ్యాప్తంగా ఓ నిర్ణయం తీసుకునే వీలుంది. అకడమిక్ ఇయర్ ఎలా ముందుకు తీసుకుని వెళ్లాలన్నది ముమ్ముందు ఆలోచిస్తారు. ఎందుకంటే ఇప్పటికిప్పుడు ప్రజల ప్రాణాలు కాపాడడమెలా అన్నదే ప్రభుత్వాల ముందున్న సవాల్. ఈ దశలో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు అనవసర ఆందోళనలకు గురి కావద్దు. తెలంగాణ సిఎం కెసిఆర్ కూడా స్పష్టత ఇచ్చారు. ఎలాంటి ఆందోళన చెంద వద్దని కూడా చెప్పారు. అందువల్ల విద్యార్థులు,వారితల్లిదండ్రులు దిగులు పడాల్సిన పనిలేదు. ఇప్పటికే ప్రపంచాన్ని తన గుప్పిట్లోకి తీసుకున్న కరోనావైరస్ అన్ని వ్యవస్థల్నీ చిన్నాభిన్నం చేసేస్తోంది. ఆర్థిక, సామాజిక పరంగా ప్రభుత్వాలు, ప్రజలు, సంస్థలు.. కోలుకోనంతగా దెబ్బతిన్నాయి. అదే కోవలో విద్యా వ్యవస్థ కూడా కరోనా దెబ్బకు చిన్నాభిన్నం అయ్యింది. ఇంటర్,టెన్త్ పరీక్షలు పూర్తి కాలేదు. సెట్స్ వాయిదా పడ్డాయి. పరీక్షలు రద్దయ్యాయి. ముఖ్యంగా పదో తరగతి పరీక్షలు పూర్తిగా వాయిదా వేశారు. దేశంలో అసలు విద్యారంగంమే స్తంభించిన వేళ ఇక్కడ మనమొక్కరం పరీక్షలు రాసి ఫలితాలు చూసుకుని మురిసిపోవడం తప్ప చేసేదేమీ లేదు. అయితే ఈ దశలో తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వచ్చింది. వీటిని సద్వినయోగం చేసుకునేలా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలి. కరోనా వైరస్ కారణంగా పరీక్షలు, వాటి ఫలితాలు వాయిదా పడటంతో విద్యార్థుల్లో ఆందోళన పెరిగింది. ఇంటర్‌మీడియట్ విద్యార్థులు పరీక్షలు రాసి.. వాటి ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే ఇంతవరకూ ఇంటర్ స్పాట్ వాల్యూషన్ కూడా మొదలు కాలేదు. పదో తరగతి పరీక్షలు ఎప్పుడు జరుగుతా యన్నది కూడా ఇంకా స్పష్టత లేకపోవడంతో వారు మరో రకమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఇక నీట్ జేఈఈ అడ్వాన్స్,ఎంసెట్, పీజీ,ఇంజినీరింగ్... ఇలా అన్ని రకాల విద్యల్ని అభ్యసిస్తున్న వారి పరిస్థితి ఒక్కో రకంగా ఉంది. ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందో ళన విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల్నీ వెంటాడుతోంది. లాక్‌డౌన్ సమయాన్ని వృథా చేయకుండా చూసు కోవాలి. సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు ఎంతగానో దోహద పడుతున్నాయి. ప్రభుత్వం వద్దన్నా కొన్ని ప్రైవేటు పాఠశాలలు మాత్రం 9వ తరగతి వరకూ పరీక్షలు నిర్వహిస్తామంటూ తల్లిదండ్రులకు ఫోన్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇలాంటి సమయాల్లో విద్యా సంస్థలు సొంతంగా నిర్ణయాలు తీసుకోజాలవు. ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తయ్యాయి. ఒకటి నుంచి పదో తరగతి పరీక్షలు మరి కొద్ది రోజుల్లో ప్రారంభమయ్యేవి. ఎంసెట్, నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షలు కూడా మే నెలలో నిర్వహించేందుకు విద్యాశాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు ప్రైవేట్ విద్యా సంస్థలు, అకాడమిలు పోటీ పరీక్షలకు సంబంధించి శిక్షణ తరగతులు కూడా ప్రారంభించారు. పదోతరగతి పరీక్షలకు కూడా అంతా సిద్ధమవుతున్నారు. కానీ ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తయిన ఒకట్రెండు రోజులకే కరోనా దేశంలో విశ్వరూపం చూపించడం మొదలు పెట్టింది. కరోనా కారణంగా లాక్‌డౌన్ ప్రకటనతో అంతా తలకిందులు అయ్యింది. దీంతో ఒకటి నుంచి 10వ తరగతి వరకూ వార్షిక పరీక్షలు వాయిదా పడ్డాయి. 9వ తరగతి వరకూ పరీక్షలు నిర్వహించే

వీలు లేకపోవడంతో ఆ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థుల్ని పై క్లాసులకు ఎలాంటి పరీక్షలు లేకుండానే ప్రమోట్ చేస్తూ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది. అయితే మార్చి 22 నుంచి ఎవ్వరికీ ఒక్క క్లాసు కూడా జరగకపోవడంతో అంతా ఇంటిపట్టునే ఉండి పోయారు. ఏప్రిల్ 14 వరకూ లాక్‌డౌన్ నిర్వహించడం తో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మూత పడ్డాయి. పరీక్షలూ వాయిదా పడ్డాయి. దీంతో విద్యార్థు లంతా ఇళ్లకే పరిమితమై పోవడంతో ఆన్‌లైన్‌లో పాఠాలు, హోంవర్క్‌లు పంపిస్తున్నారు. కరోనా ప్రభావం తగ్గిన తర్వాతే అన్ని పరీక్షలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో విద్యార్థులంతా ఆన్‌లైన్ చదువులపైనే దృష్టిసారించేలా దూరదర్శన్‌తో పాటు, ఆన్‌లైన్ లోనూ పాఠాలు బోధిస్తున్నారు. విద్యా సంవత్సరంలో ఇంటర్నెట్‌లో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు 10వ తరగతి వరకూ పాఠాలు బోధిస్తుండటంతో విద్యా ర్థులు వాటిపై దృష్టి సారించారు. ఇవి కాకుండా దీక్షా యాప్ ద్వారా మొబైల్ ఫోన్‌లో పాఠాలు వినే వెసులు బాటు ఉంది. ఎంసెట్, నీట్, జేఈఈ వంటి ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇచ్చే విద్యా సంస్థలు తమ వివరాల్ని రిజిస్టర్ చేసుకున్న వారికి ఆన్‌లైన్‌లో సందేహాల్ని నివృత్తి చేస్తున్నాయి. ఆన్‌లైన్‌లో ఉన్న వీడియో పాఠాలు, స్టడీమెటీరియల్ పోర్టల్స్ గురించి ఇప్పటికే యూజీసీ, ఏఐసీటీఈ ప్రకటించాయి. తాజాగా హాస్టళ్లు, ఇళ్లల్లో ఉండే విద్యార్థులు పాటించాల్సిన జాగ్రత్తలు, నిపుణుల సూచనలతో కూడిన వీడియో సందేశాలను యూట్యూబ్‌లో ఉంచినట్లు యూజీసీ పేర్కొంది. ఆ లింక్స్‌ను విద్యార్థులకు ఈ-మెయిల్, ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్ వంటి వాటి ద్వారా యూనివర్సిటీలు, కాలేజీలు పంపించాలని పేర్కొంది.

# సాంకేతిక విద్యార్థులకు ఆన్‌లైన్ బోధన

### అడుగు ముందుకేసిన జెఎన్‌టియూ

హైదరాబాద్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్‌తో విద్యాసంస్థలు మూతపడిన నేపథ్యంలో సిలబస్ పూర్తికి పక్కాగా ముందుకు సాగాలని జేఎన్‌టీయూ మాత్రమే తన అనుబంధ కాలేజీలకు ఆదేశాలిచ్చింది. ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ తదితర వృత్తి, సాంకేతిక విద్యాకోర్సులు చదివే విద్యార్థులకు వెబ్‌సైట్, వాట్సాప్, గూగుల్ డ్రైవ్ వంటి ఆన్‌లైన్ సేవల ద్వారా పాఠ్యాంశాలను బోధించాలని సూచించింది. కాలేజీల ఫ్యాకల్టీ వీడియో పాఠాలను రికార్డు చేసి విద్యార్థులకు పంపి చదివించాలని, తద్వారా సిలబస్ పూర్తిచేయాలని పేర్కొంది. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ రూపంలోనూ పాఠ్యాంశాలను రూపొందించి విద్యార్థులు చదువుకునేలా చర్యలు చేపట్టాలంది. ఈ ఆదేశాలను వర్సిటీ పరిధిలోని అటానమస్, నాన్ అటానమస్ కాలేజీలన్నీ విధిగా పాటించాలని స్పష్టంచేసింది.

సిలబస్ పూర్తికి ఆన్‌లైన్ బోధన నిర్వహించాలని ఇటీవల అన్ని వర్సిటీల రిజిస్ట్రార్లను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆదేశించిన నేపథ్యంలో జేఎన్‌టీయూ చర్యలు చేపట్టింది. ఉస్మానియా, కాకతీయ వర్సిటీలూ ఈ దిశగా చర్యలు చేపట్టాయి. లాక్‌డౌన్‌లో విద్యార్థులకు బోధనను అందించేందుకు అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ సేవలన్నింటినీ కాలేజీల ప్రిన్సిపాళ్లు, డైరెక్టర్లు సద్వినియోగపర్చుకోవాలి. పరీక్షలకు సంబంధించి వర్సిటీ జారీచేసే ఆదేశాలను పాటించాలి. విద్యార్థుల ఈమెయిల్ ఐడీలతో గ్రూప్‌ను ఏర్పాటు చేయాలి. ఫ్యాకల్టీ తమ సబ్జెక్టుల మెటీరియల్స్ ఈ గ్రూపునకు పంపించాలి. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ రూపంలోనూ పాఠాలను పంపించాలి. ఫ్యాకల్టీ, లెక్చరర్లు తమ పాఠాలను వీడియో రూపంలో రికార్డు చేసి గూగుల్ డ్రైవ్, ఈమెయిల్, వాట్సాప్ ద్వారా విద్యార్థులకు పంపించాలి. వెబ్‌సైట్‌లోనూ అప్‌లోడ్‌చేసి విద్యార్థులకు తెలపాలి. లెక్చరర్లు స్కైప్ ద్వారా, గూగుల్ డ్యూయో, జూమ్ ద్వారా పాఠాలను బోధించాలి. అందుబాటు లో ఉన్న వీడియోపాఠాలు, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్స్ గురించి విద్యార్థులకు తెలపాలి. వీటికి సంబంధించి కాలేజీల వారీగా చేపట్టిన చర్యలపై ఈనెల 10లోగా యూనివర్సిటీకి తెలియజేయాలి. అంతే తప్ప పాఠశాలలకు మాత్రం అవకాశం లేదు.

# లాక్‌డౌన్ పాటించడమే కరోనాకు విరుగుడు

### సిఎం కెసిఆర్ సూచనలు పాటించండి

### ఎవరు కూడా అనవసరంగా రోడ్లపైకి రావద్దు: గంగుల

కరీంనగర్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): కరోనా పాజిటివ్ వచ్చిన వ్యక్తులు ఉన్న ప్రాంతాలను కంటైన్‌మెంట్ క్లస్టర్లుగా ఏర్పాటు చేసి వైరస్ వ్యాప్తి లేకుండా ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంతం÷-రి గంగుల కమలాకర్ అన్నారు. సీఎం కేసీఆర్ పిలుపునిచ్చిన లాక్‌డౌన్‌ను ప్రజలందరూ ఎంతో క్రమశిక్షణతో పాటించడంతో ఒక్క కరోనా కేసు కూడా నమోదు కాలేదన్నారు. కానీ దురదృష్ట వశాత్తు ఢిల్లీలోని మర్కజ్‌కు వెళ్లిన వారితో కరోనా ఇక్కడికి వరకు వచ్చిందని తెలిపారు. అధికారులు, సిబ్బంది కరోనా వ్యాప్తి నివారణ కోసం 24 గంటలు పనిచేస్తున్నారని అభినందించారు. హోంగార్డు నుంచి ఏసీపీ వరకు, ఆశా కార్యకర్త నుంచి జిల్లా వైద్యాధికారి వరకు, వీఆర్ఏ నుంచి ఆర్డీవో వరకు.. సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, పట్టణాల్లో కౌన్సిలర్లు అహర్నిశలు సేవలు అందిస్తున్నారన్నారు. కరోనా వ్యాప్తి నివారణ కోసం ప్రజలందరూ ఇండ్లలోనే ఉండి సహకరించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి కోరారు. ప్రజలందరూ లాక్‌డౌన్‌ను గౌరవించి.. కరోనాను నిర్మూలిచేందుకు సహకరించాలని కోరారు. ప్రజలు ఇండ్లలోంచి బయటకు రాకుండా సహకరిస్తే చాలన్నారు. మిగతా బాధ్యతనంతా ప్రభుత్వమే చూసుకుంటుందన్నారు. కంటైన్‌మెంట్ క్లస్టర్లలో ఉన్న వారికి అవసరమైన నిత్యావసర సరుకులు, కూరగాయలు ఇంటి వద్దకే తీసుకువచ్చి అధికారులు అందజేస్తారని చెప్పారు. ఈ ప్రాంత ఎమ్మెల్యేగా చేతులెత్తి నమస్కరిస్తూ ఎవరూ ఇండ్ల నుంచి బయటకు రాకుండా మీ గల్లీని, మీ గ్రామాలను, మీ ఏరియాను, మీ పట్టణాలను వైరస్ బారి నుంచి కాపాడుకోవాలని కోరుతున్నానని అన్నారు. ప్రధాన రోడ్ల వెంట మంత్రి కాలినడకన తిరుగుతూ ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడక్కడ పలువురు స్థానికులతో మాట్లాడారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తాను అవసరమైన ఏర్పాట్లు చేయిస్తానని భరోసా ఇచ్చారు.కరోనా బారి నుంచి బయట పడటానికి పాటించాల్సిన పద్ధతులను వివరించారు. కరోనా వ్యాప్తికి నివారణ చర్యలు ఎలా సాగుతున్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల్లో మరింత అవగాహన కల్పిస్తూ సిద్ధం చేయాలని ప్రజాప్రతినిధులు, నాయకులకు సూచించారు. వైద్య సిబ్బందికి గ్లౌజులు, ఇతర కిట్లు అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. కరోనా కట్టడికి వైద్యులు అహర్నిశలు శ్రమిస్తున్నారు. అధికారులను ఎప్పటికప్పుడు వెన్నుతట్టి ప్రోత్సహిస్తూనే ఇటు ప్రజల్లోనూ భయపడాల్సిన అవసరం లేదంటూ మంత్రి గంగుల భరోసా కల్పిస్తున్నారు.



మేడ్చెల్ జిల్లాలో సరుకులను పంపిణీ చేసిన మంత్రి మల్లారెడ్డి

## పరీక్షలు జరుగుతాయంటూ ప్రైవేట్ స్కూళ్ల మెసేజ్‌లు

### అలాంటి అవకాశం లేదని స్పష్టం చేసిన ప్రభుత్వం

విజయవాడ,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): ఎపిలో పరీక్షలు రద్దు చేసి.. పై తరగతులకు ప్రమోట్ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయినా.. కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు మాత్రం పరీక్షలు నిర్వహిస్తామని చెబుతున్నాయి. దీంతో ఎటూ తేల్చుకోలేక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తమ స్కూల్స్‌లో చదువుతున్న విద్యార్థులకు యాజమాన్యం ఫోన్ చేసి.. ఫైనల్ పరీక్షలు జరుగుతాయి కాబట్టి చదువుకోవాలని చెబుతున్నారు. ప్రభుత్వం రద్దు చేసిందని చెబుతుంటే.. దాంతో తమకు సంబంధంలేదనీ.. ఎగ్జామ్స్ కోసం ప్రిపేర్ కావాలని తెగేసి చెబుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. చదువుకోమనడం వరకు మంచిదే అయినా మళ్లీ పరీక్షలు అంటూ లాక్‌డౌన్ సమయాల్లో ప్రకటనలు చేస్తున్న విద్యాసంస్థల తీరుపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. కరోనా ప్రభావంతో 9వ తరగతి వరకూ వార్షిక పరీక్షలు రద్దు చేసి పై తరగతులకు ప్రమోట్ చేస్తూ ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను అన్ని పాఠశాలలూ అనుసరించాల్సిందే. ఏ ప్రైవేట్ పాఠశాలైనా పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఆదిమూలం సురేశ్ కూడా ఇప్పటికే హెచ్చరించారు.

## సంక్షోభం నుంచి బయటపడుతున్న ఆక్వా

### -ప్రభుత్వ ఆదేశాలతో ఎగుమతులకు అవకాశాలు

కాకినాడ,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): కరోనా ప్రకంపనలు జిల్లాలోని ఆక్వా ఉత్పత్తులకు తాకడంతో నెలన్నర రోజులుగా పరిశ్రమ సంక్షోభంలో ఉంది. లాక్‌డౌన్ నేపథ్యంలో మరింత దారుణంగా మారింది. డిసెంబర్‌లో వచ్చే పంటతో లాభాలు ఆర్జించవచ్చని గంపెడాశలు పెట్టుకున్న సాగుదారులకు ఈ సంక్షోభం కన్నీళ్లు మిగిల్చింది. ధరల పతనానికి తోడు.. ప్రాసెసింగ్ యూనిట్లు మూత పడడంతో చెరువుల్లోని రొయ్యల పట్టుబడి చేయలేని స్థితి నెలకొంది. దీనికితోడు దళారులు దీన్ని బూచిగా చూపిస్తూ మరింత ప్రతిష్టంభన సృష్టించారు. దీంతో ఆక్వా రంగం ఆటుపోట్ల మధ్య కొట్టుమిట్టాడింది. అయితే మత్స్య శా÷-క మంత్రి మోపిదేవి వెంకటరమణ, జిల్లాకు చెందిన వ్యవ సాయశ్శాఖ మంత్రి కన్నబాబులు తీసుకున్న చర్యలతో వారు ఊపిరి పీల్చుకున్నారు. సిఎం జగన్ కూడా ఆక్వారంగాన్ఇన ఆదుకునేందుకు ఆదేశాలు ఇచ్చారు.

సంక్షోభంలో కూరుకుపోయిన ఈ రంగాన్ని గ్టటెక్కించేందుకు ప్రభుత్వం ముందడుగు వేసింది. లాక్‌డౌన్ కారణంగా స్తంభించిన రొయ్యల ప్రాసెసింగ్ కార్యకలాపాలను పునరుద్ధరించేందుకు అనుమతులు మంజూరు చేసింది. కూలీల సమస్యను అధిగమించేందుకు ప్రత్యేక ప్రణాళికతో మందుకెళుతోంది. ఈ విషయమై వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు ప్రాసెసింగ్ యూనిట్ల యాజమాన్యాలతో చర్చించారు. ప్రస్తుతం కూలీలకు ఇస్తున్న కూలి కంటే 50 శాతం అదనంగా అందించాలని సూచించారు. అందుకు ఆయా యూనిట్ల యాజమాన్యాలు అంగీకరించాయి. పనులు చేస్తున్న చోటే కూలీలకు భోజనం ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వం చూపిన చొరవతో ఐదు రోజులుగా ఆక్వా ఉత్పత్తులు ప్రారంభం అయ్యాయి. జిల్లాలో 55 వేల ఎకరాల్లో ఆక్వా సాగు చేస్తున్నారు. దాదాపు 25 వేల మంది రైతులు ఈ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. సామర్లకోట, పెద్దాపురం తదితర ప్రాంతాల్లో ప్రాసెసింగ్ యూనిట్లు నడుస్తున్నాయి. ప్రాసెసింగ్ కంపెనీల నుంచి కంటైనర్ల ద్వారా ఎగుమతి చేస్తున్నారు. భారతదేశం నుంచి యూఎస్ఏ, ఈయూ, చైనా, జపాన్ వంటి దేశాలకు లక్షల మెట్రిక్ టన్నుల్లో రొయ్యలు ఎగుమతి అవుతోంది. నెల రోజులుగా ఎగుమతులు పూర్తిగా నిలిచిపోవడంతో లక్షల మెట్రిక్ టన్నుల సరుకు గోదాములకే పరిమితమైంది. సీఎం రైతుల పరిస్థితిని అర్థం చేసుకుని తక్షణం స్పందించారు. ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లు రైతులు పండించిన ఆక్వా ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీచేశారు. ఇందులో భాగంగా మంత్రి కన్నబాబు దగ్గరుండి అందరితో చర్చించి సమస్య పరిష్కారం అయ్యేలా చేశారు.

## ఆరోగ్య సిబ్బందికి కాల్ చేసి పాట పాడిన మెగాస్టార్



హైదరాబాద్, ఏప్రిల్ 9:కరోనా మహమ్మారి తీవ్రంగా విజృంభిస్తున్నప్పటికీ ప్రాణాలు లెక్క చేయకుండా పని చేస్తున్న అత్యవసర విభాగాలపై ప్రతి ఒక్కరు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. కొందరు వైద్యులకి జేజేలు పలుకుతుండగా, మరి కొందరు పారిశుధ్య కార్మికులు, పోలీసులకి సలాం కొడుతున్నారు. తాజాగా మలయాళ మెగాస్టార్ మోహన్ లాల్.. ఆరోగ్య సిబ్బంది చేస్తున్న కృషిని గుర్తించి స్వయంగా వారికి వీడియో కాల్ చేసి, వారి సేవలని ప్రోత్సహిస్తూ పాట పాడారట.

మోహన్ లాల్ వీడియో కాల్‌లో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి కెకె శైలజాతో పాటు 250 మంది ఆరోగ్య సిబ్బందితో సంభాషించారట. వారు చేస్తున్న పనులని ప్రశంసిస్తూ, వారిలో మరింత ధైర్యాన్ని పెంచేందుకు 1972లో విడుదలైన స్నేహ దీపమే మిళి తురక్కు చిత్రంలోని లోకం ముజువన్ సుఖం పకరనే స్నేహదీపమే మిజి తురక్కు అనే పాట పాడి వినిపించారట. మోహన్ లాల్ స్వయంగా తమకి కాల్ చేసి అభినందించడంతో ఆరోగ్య సిబ్బంది చాలా సంతోషించినట్టు తెలుస్తుంది. కరోనా కట్టడిలో భాగంగా మోహన్ లాల్ ఇటీవల రూ.50లక్షల రూపాయలని కేరళ ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా అందించిన విషయం తెలిసిందే.

## హైకోర్టు వేసవి సెలవులను రద్దు

న్యూఢిల్లీ,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): హైకోర్టు వేసవి సెలవులను రద్దు చేయాలని ఢిల్లీ హైకోర్టు నిర్ణయించింది. ఈ నిర్ణయంతో హైకోర్టుతో పాటు దాని అనుబంధ కోర్టుల సెలవులు కూడా రద్దు కానున్నాయి.. కరోనా వైరస్ లాక్‌డౌన్ కారణంగా కోర్టు విలువైన పనివేళలు కోల్పోవడంతో వాటిని భర్తీ చేసేందుకు, పెండింగ్‌లో పడిన రోజువారీ కేసుల విచారణను మళ్లీ గాడిలో పెట్టేందుకు పూర్తి స్థాయి కోర్టు గురువారంనాడు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఢిల్లీ హైకోర్టు ఒక ప్రకటనలో తెలిపింది. ఢిల్లీ హైకోర్టు బార్ అసోసియేషన్, హైకోర్టు జడ్జీల ఫుల్ కోర్టు కలిసి చర్చించి వేసవి సెలవులు రద్దు చేసేందుకు, పెండింగ్ కేసులను మళ్లీ గాడిలోకి పెట్టేందుకు నిర్ణయం తీసుకున్నట్టు ఆ ప్రకటన పేర్కొంది. ఆ ప్రకారం జూన్ నెలంతా కోర్టులు పనిచేస్తాయని తెలిపింది. ఇటీవల కరోనా వైరస్ పరిణామాల నేపథ్యంలో కేవలం అత్యవసర కేసులను మాత్రమే వీడియో-కాన్ఫరెన్స్ ద్వారా చేపట్టాలని హైకోర్టు, అనుబంధ కోర్టుల కార్యకలాపాలపై ఢిల్లీ హైకోర్టు ఆంక్షలు విధించింది.

## లాక్‌డౌన్‌తో కఠిన నిబంధనలు అమలు

### ప్రజలకు బయటకు రావడం ద్వారా నష్టమే

### విచ్చలవిడిగా వచ్చే వారిపై కేసులు: సిపి

విజయవాడ,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ సమయంలో ఇచ్చిన వెసులుబాటును పౌరులు అధిక శాతం దుర్వినియోగం చేయడం కరోనా విస్తరణకు మార్గం సుగమం చేయడమే అవుతుందని నగరపోలీస్ కమిషనర్ ద్వారకా తిరుమల రావు హెచ్చరించారు. కనీస జాగ్రత్తలు తీసుకుని, స్వీయ తనియంత్రణ పాటించి అప్రమత్తంగా ఉండటమే శ్రీరామరక్ష అని అన్నారు. ఇకనుంచి కేసులు పెట్టడం మినహా మరో గత్యంతరం లేదన్నారు. కరోనా వైరస్‌తో ఎంతటి ముంపు పొంచి ఉందో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళకర పరిస్థితులు చూస్తే అర్థమవుతుంది. ఇలాంటి విపత్కర సమయంలో కరోనా కట్టడికి లాక్‌డౌన్‌కు మించిన మంత్రం లేదు. అదే సమయంలో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలి. కానీ నగర పరిధిలోని అధిక శాతం ప్రాంతాల్లో వాతావరణం మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటోందన్నారు. తమ పోలీసులు నిద్రాహారాలు మాని కట్టడి చేస్తుంటే ప్రజలు అదేపనిగా వీధుల్లోకి వస్తే నష్టోపోయేది ప్రజలు, సమాజమేనని అన్నారు. కేసులు పెరుగుతోన్న నేపథ్యంలో విజయవాడ నగరంలోని 6 ప్రాంతాలు, జిల్లాలోని మరో ఐదు ప్రాంతాలను రెడ్‌జోన్లుగా ప్రకటించి నేటి నుంచి అక్కడ కర్ఫ్యూను అమలు చేస్తున్నట్లు అధికార యంత్రాంగం స్పష్టం చేసింది. మిగిలిన ప్రాంతాల్లో కూడా గురువారం నుంచి నిత్యావసరాల కొనుగోళ్ల సమయాన్ని ఉదయం 6 గంటల నుంచి 9 గంటలకు పరిమితం చేశారు. ఆ తర్వాత రోడ్లపైకి వచ్చే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అత్యవసరం పేరిట స్టిక్కర్లు అంటించుకుని జిల్లాలో యథేచ్ఛగా జనం తిరుగుతున్నారు. ముఖ్యంగా పట్టణ, నగరాల్లో ఈ పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయి. ఃజయవాడలో పాజిటివ్ కేసులు నమోదవుతున్న కాలనీల్లోకి రాకపోకలు నియంత్రించేందుకు పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. కాలనీలకు నలువైపులా బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 25కు పెరగడంతో అక్కడ అధికారులను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. విజయవాడ నగరంలోని కుమ్మరి పాలెం, ఓల్డ్ రాజరాజేశ్వరిపేట, రాణిగారితోట, ఖుదూస్‌నగర్, పాయకాపురం, కానూరు గ్రామంలోని సనత్‌నగర్‌లను, మచిలీపట్నంలోని చిలకలగూడ(ఏడు వార్డులు), జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గం లోని రాఘవాపురం, ముప్పాళ్ల గ్రామాలు, నూజివీడులను రెడ్‌జోన్లుగా ప్రకటించారు. ఈ ప్రాంతాలన్నింటి లోనూ కర్ఫ్యూ అమల్లోకి వచ్చింది. ఎవ్వరూ ఇంటి గడప దాటి బయటకు రాకూడదు. ఇతరులు ఆ ప్రాంతాలకు వెళ్లకూడదు. అక్కడి ప్రజలకు అవసరమైన నిత్యావసరాలు, పాలు, గుడ్లు వంటి వాటిని ఇళ్ల వద్దకే తీసుకొచ్చి అందజేస్తారు. కూరగాయలు తదితరాల కోసం మొబైల్ వ్యాన్లను సమకూరుస్తున్నారు.

## జనసంచారం లేకపోవడంతోనే జంతువుల రాక

### అపచారంగా ప్రచారం చేయడంలో అర్థం లేదు

తిరుమల,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): నిత్యం భక్తుల గోవింద నామాలతో మారుమోగే తిరుమలగిరుల్లో లాక్‌డౌన్‌తో రెండు వారాలుగా నిశ్శబ్ద వాతావరణం నెలకొనడంతో వన్యమృగాలు జన సంచారంలోకి వచ్చేస్తున్నాయి. అయితే దీనిని కూడా కొందరు సోషల్ మీడియాలో అరిష్టంగా ప్రచారం చేయడంపై టిటిడి అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మనుషుల అలికిడి లేకపోవడంతో శేషాచల అడవుల్లోని జంతువులు తిరుమల వీధుల్లోకి వస్తున్నట్లు తెలిపారు. జనసంచారం లేకపోవడంతో జంతువులు బయటకు రావడం సర్వసాధారణమని అన్నారు. తిరుమలకు భక్తుల రాక క్రమంగా పెరుగుతూ రావడంతో వన్యమృగాలు జనసంచారంలోకి రావడంతో క్రమంగా తగ్గిపోతూ వచ్చింది. ఇప్పుడు ఏకంగా రెండు వారాలుగా ఆలయం మూత, ఘాట్‌రోడ్లపై రాకపోకల నిషేధంతో ఒక్కసారిగా నిశ్శబ్దం ఆవరించింది. దీంతో వన్యమృగాలు స్వేచ్ఛగా తిరుమల వీధుల్లోకి ఘాట్ రోడ్లపైకి వచ్చేశాయి. అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న కల్యాణ వేదిక, శ్రీవారి సేవ సదన్ వద్ద చిరుత, ఎలుగు బంట్లు సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. మ్యూజియం వెనుక భాగంలో ఉన్న అటవీ ప్రాంతంలో రేసు కుక్కలు దుప్పిలపై దాడికి దిగిన ఘటనలతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. బాలాజీ నగర్, ఈస్ట్ బాలాజీ నగర్లలో సైతం చిరుతలు, అడవి పందులు, దుప్పి, పాముల సంచారం అధికంగా ఉంటోంది. ఇక పాపవినాశనం మార్గంలో గజరాజుల గుంపు సంచరిస్తోంది. ముఖ్యంగా రెండు ఘాట్ రోడ్లలో చిరుతల సంచారం పెరిగింది. ఘాట్ రోడ్డుపై జింకలు, కణితి, దుప్పిలు సైతం గంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. వన్య మృగాలు జనావాసంలోకి వస్తుండడంతో సాయంత్రం తరువాత బయట తిరగరాదని టీటీడీ, పోలీసు అధికారులు స్థానికులకు గట్టి ఆంక్షలు విధించారు.

## ప్రజలు బయటకు రావద్దు: ఎమ్మెల్యే

ఆదిలాబాద్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్‌ను ప్రజలు నిర్లక్ష్యం చేయొద్దని, లాక్‌డౌన్ నిబంధనలు ఉల్లంఘించవద్దని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. ఆయన పట్టణంలో కలియ తిరుగుతూ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కలెక్టర్, ఎస్పీ ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ వైరస్ నియంత్రణకు కృషి చేస్తున్నారన్నారు. లాక్‌డౌన్ ప్రకటించడంతో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకున్నందుకు అభినందించారు. రైతులు పండించిన పంటను ఇంటి వద్దనే మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు గోదాముల్లో నిల్వ ఉంచుకున్న పంటకు 70శాతం అడ్వాన్స్‌గా ఎలాంటి వడ్డీ లేకుండా డబ్బులు చెల్లిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ డోర్ డెలివరీకే ప్రాధాన్యం ఇవ్వాలని, బయటకు వస్తే ఉపేక్షించేది లేదన్నారు. లాక్‌డౌన్ ఉన్న నేపథ్యంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## గ్రామాల వారీగా 83 కొనుగోలు కేంద్రాలు

వరంగల్ రూరల్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): జిల్లాలోని ఆరు మండలాల పరిధిలోని 111 గ్రామాల్లో వరి పండే ప్రాంతాల నుంచి కొనుగోలు చేయడానికి వీలుగా 83 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఐనవోలు, హసన్‌పర్తి, ఎల్కతుర్తి, కమాలాపూర్, వేలేరు, ధర్మసాగర్ మండలాల్లోని 53 గ్రామ పంచాయతీల పరిధిలో ఐకేపీ నిర్వహించే 25 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. సహకార శాఖ ఆధ్వర్యంలో 15 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో 58 కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయడం విశేషం. రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్య పడొద్దని సూచించారు. వరి క్వింటాలుకు రూ.1835, మొక్క రూ.1760, శనగలు రూ.4875 ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. రైతులకు టోకెన్లు అందజేయాలని, రైతులందరూ ఒకేసారి కొనుగోలు కేంద్రాలకు రాకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సోలిపేట పెద్ది సమీక్ష నిర్వహించారు. మిగతా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. అలాగే కంట్రోల్ రూమ్‌ను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.

## మహిళలు ఆందోళన చెందొద్దు: స్మృతి ఇరానీ

న్యూఢిల్లీ,ఏప్రిల్ 9: మహిళలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మహిళల్లో మనోధైర్యం కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ, అభివృద్ధి శాఖ మంత్రి స్మృతి ఇరానీ అన్నారు. హెచ్చార్డీలోని వివిధ విభాగాల ఇన్‌చార్జిలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ఆమె మహిళలల్లో భరోసా నింపారు. లాక్‌డౌన్ నేపథ్యంలో గృహహింస కేసులు రెట్టింపయ్యాయని, మహిళల మానసిక, సామాజిక భద్రత విషయంలో పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని వస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వం మహిళలకు ఎలాంటి సమస్యలు రానీయదని, మహిళలందరూ ధైర్యంగా ఉండాలని ఆమె సూచించారు.



# చురుకుగా ధాన్యం కొనుగోళ్లు

### ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల సమావేశాలు

నిజామాబాద్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): ధాన్యం కొనుగోలు చేసేందుకు తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాట్లను పటిష్టంగా అమలు చేస్తున్నది. లాక్‌డౌన్‌లో భాగంగా వ్యవసాయ మార్కెట్లు మూసివేయగా, నేరుగా రైతుల దగ్గరికే వెళ్లి కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం రైతుల నుంచి పూర్తి సహకారాన్ని కోరుతున్నది. రైతుబంధు సమితి సమన్వయకర్తలు, వ్యవసాయ విస్తరణాధికారులు గ్రామాల వారీగా కొనుగోలు చేసేందుకు అనువుగా రైతులకు టోకెన్లు జారీ చేస్తున్నారు. ఈ సందర్భంలోనే వారికి కొనుగోలు కేంద్రానికి ఎప్పుడు ధాన్యం తీసుకొని రావాలన్న విషయాన్ని స్పష్టంగా వివరిస్తున్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతు ధాన్యంతో పాటు ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా నంబర్ లేదా పాస్‌బుక్, పట్టాదార్ పాసు పుస్తకం వంటివి ప్రాథమికంగా తీసుకురావాలని స్పష్టం చేస్తున్నారు. అధికార యంత్రాంగానికి కొనుగోలు ప్రక్రియలో సహకరించేందుకు వీలుగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, జెడ్పీటీసీలు సహా ఆయా ప్రాంతాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల డైరెక్టర్లు, సభ్యులు, గ్రామ రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్లతో ఎమ్మెల్యేలు ముందస్తు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లోని మండలాల పరిధిలోని కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమావేశాలు నిర్వహిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని వివరిస్తున్నారు. కరోనా నేపథ్యంలో రైతులు తాము పండించిన పంటల్ని మార్కెట్లకు తీసుకొచ్చే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో అన్నదాతలు ఆందోళన చెందాల్సిన పనిలేదని, వారు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రూ.30వేల కోట్లను కేటాయించింది. ఆయా జిల్లాల్లో మంత్రులు ఇటీవలే ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల సమన్వయంతో ప్రభుత్వమే నేరుగా రైతుల వద్దకు వెళ్లి కొనుగోలు చేస్తుందనిభరోసా ఇచ్చారు. కొనుగోలు ప్రక్రియను పరిశీలించడానికి కేంద్రానికో నోడల్ అధికారిని జిల్లా యంత్రాంగం నియమించింది. జిల్లా సహకార, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖల అధికారులతో జిల్లా స్థాయి పర్యవేక్షక కమిటీని సైతం ఏర్పాటు చేసింది.

# కఠినంగా లాక్‌డౌన్ అమలు

### పహారాతో ప్రజలు రాకుండా కట్టడి

మెదక్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): కరోనా నివారణకు ప్రభుత్వం ప్రకటించిన లాక్‌డౌన్‌ను ఉమ్మడి మెదక్‌జిల్లాలో కఠినంగా అమలు చేస్తున్నారు. పోలీసపులు ఎక్కడిక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనదారులను పరీక్షిస్తున్నారు. బయటకు రాకుండా హెచ్చరిస్తున్నారు. మెదక్ పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలందరూ స్వచ్ఛందంగా లాక్‌డౌన్ పాటిస్తున్నారు. జిల్లా అదనపు ఎస్పీ నాగరాజు చెక్‌పోస్టులను పరిశీలించారు. ఉదయం కొద్దిసేపు మాత్రం నిత్యావసరాలకోసం అనుమతిస్తున్నారు. ఆ తరువాత రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ప్రజల సౌకర్యం కోసం మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ పలుచోట్ల కూరగాయల దుకాణాలను ఏర్పాటు చేయించారు.

దుకాణాల ముందు ఏర్పాటు చేసిన మార్కింగ్‌లలో సామాజికదూరం పాటించే విధంగా దుకాణ యజమానులు చర్యలు చేపట్టారు. రహదారిపై బారికేడ్లను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీ చేపట్టారు.

పెద్దశంకరంపేట, చిన్నశంకరంపేట మండలాల్లో లాక్‌డౌన్ విజయవంతంగా కొనసాగుతుండడంతో రోడ్లన్నీ బోసిపోయి కనిపించాయి.

తూప్రాన్ డివిజన్ పరిధిలోని మనోహరాబాద్, తూప్రాన్, వెల్దుర్తి, చేగుంట, రామాయంపేట, నిజాంపేటల్లో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. వాహనాలు తిరుగకుండా అడ్డుకుంటున్నారు. మనోహరాబాద్‌లో రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్‌రెడ్డి శానిటేజర్ స్ప్రే పిచికారి చేశారు. రామాయంపేటలోని పలు వీధుల్లో చైర్మన్ జితేందర్ పారిశుధ్య కార్మికులతో శానిటేజర్ పిచికారి చేయించారు. కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లాక్‌డౌన్ హుస్నాబాద్ పట్టణంతో పాటు డివిజన్‌లో ప్రశాంతంగా కొనసాగుతున్నది. మధ్యాహ్నం తరువాత ప్రధాన రహదారులన్నీ నిర్మానుష్యంగా మారాయి. కారణం లేకుండా ఒకే బైక్‌పై ఇద్దరు, ముగ్గురు వస్తున్న వారి వాహనాలను పోలీసులు సీజ్ చేస్తున్నారు. గజ్వేల్ సమీకృత మార్కెట్‌కు కూరగాయల కోసం ఎక్కువమంది వస్తుండడంతో మార్కెట్ అధికారుల సహకారంతో కొందరు వ్యాపారులు కూరగాయలను తూకం వేసి ప్యాకింగ్ చేసి ఆటోలో తీసుకువెళ్లి ఇంటింటికి అమ్మడం ప్రారంభించారు. దుబ్బాక నియోజకవర్గంలో లాక్‌డౌన్ ప్రశాంతంగా కొనసాగుతున్నది. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి పర్యటిస్తూ ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. చేర్యాల పట్టణంతో పాటు చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి మండలాలలో ప్రజలు స్వచ్ఛందంగా లాక్‌డౌన్ పాటిస్తున్నారు. చేర్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపరాణి ఆధ్వర్యంలో పట్టణంలో విస్తృతంగా రసాయనాలను పిచికారీ చేశారు. సిద్దిపేటతో పాటు చిన్నకోడూరు, నంగునూరు, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, నారాయణరావుపేట మండలాల్లోని గ్రామాల్లో నిరంతరాయంగా లాక్ డౌన్ కొనసాగింది.

# ధాన్యం సేకరణలో సమస్యలపై కాల్‌సెంటర్

### నేరుగా రైతులు ఫోన్ ఫిర్యాదులకు పరిష్కారం

### రైతుబంధు సమితి ఛైర్మన్ పల్లా రాజేశ్వరరెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా రైతులకు అండగా తెలంగాణ సర్కార్ కీలక చర్యలకు ఉపక్రమించింది. మొక్కజొన్న, ధాన్యం సేకరణలో వచ్చే సమస్యల సత్వర పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్టు రైతుబంధు సమితి ఛైర్మన్ పల్లా రాజేశ్వరరెడ్డి తెలిపారు. ఐదు శాఖలతో కలిపి ఈ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటుచేసినట్టు ఆయన తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో కాల్‌సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశామని రైతు సమస్యలు వస్తే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. కంట్రోల్‌రూమ్ ఏర్పాటుతో రోజుకు 100 మంది రైతులు ఫోన్‌లు చేస్తున్నారని వారి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్నట్టు తెలిపారు. ధాన్యం సేకరణలో సమస్యలు వస్తే కంట్రోల్ కాల్‌సెంటర్ నెంబర్ 7288894807, 7288876545 నెంబర్‌కు ఫోన్‌చేయాలని అన్నారు.సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యల వల్ల దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పంట వచ్చిందన్నారు. గతంలో కంటే చాలా పంట దిగుబడి పెరిగిందన్నారు. 39లక్షల ఎకరాల్లో కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం రానుందన్నారు.

ముఖ్యమంత్రి రైతుపక్షపాతి కాబట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 32 వేల కోట్లను బ్యాంక్ గ్యారెంటీ ఇచ్చారని తెలిపారు. కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, రైతులు పండించిన ప్రతి గింజను కొంటామని అన్నారు. వారికి చెల్లించాల్సిన డబ్బును వారి ఖాతాలో వేస్తామన్నారు. తెలంగాణలో 8కోట్ల గన్నీబ్యాగులు అందుబాటులో ఉన్నాయని ఇవి 50శాతం కొనుగోలుకు సరిపోతాయన్నారు. మిగిలిన వాటిని బెంగాల్ ప్రభుత్వం నుంచి కొనుగోలుచేస్తామన్నారు. తెలంగాణలో 7వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, 20 కోట్ల గన్నీ బ్యాగ్‌లు అవసరం అవుతాయని అన్నారు.

## 74 పైసలు క్షీణించిన రూపాయి

### 76.37 స్థాయికి రూపాయి పతనం

ముంబై,ఏప్రిల్9 (ఆర్ఎన్ఎ): ప్రపంచ వ్యాప్తంగా కల్లోలం సృష్టిస్తున్న కరోనా మహమ్మారి ఆర్థిక వ్యవస్థలను అతలాకుతలం చేస్తోంది. లాక్ డౌన్ కారణంగా వినిమయ డిమాండ్ భారీగా క్షీణిస్తోంది. దీంతో దేశీయ ఈక్విటీ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. మరోవైపు పెరుగుతున్న కరోనా వైరస్ పాజిటివ్ కేసులతో లాక్ డౌన్ నిబంధనలు పొడిగించనున్నారనే అంచనాల నేపథ్యంలో దేశీయ కరెన్సీ రూపాయి బుధవారం మరింత క్షీణించింది. 75.83 వద్ద ప్రారంభమైన రూపాయి డాలరు మారకంలో 76 మార్కు దిగువకు పడిపోయింది. ఒక దశలో 76.36 ను తాకింది. చివరికి 74 పైసలు తగ్గి 76.37 వద్ద ముగిసింది. కరోనావైరస్ సంక్షోభం డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 6.98 శాతం క్షీణించింది. పెరుగుతున్న ముడి చమురు ధరలు, డాలరు బలం దేశీయ ఈక్విటీ మార్కెట్లలో తీవ్ర ఒడిదుడుకులు రూపాయిని దెబ్బతీశాయని విశ్లేషకులు తెలిపారు. ముడి చమురు ధరలు బ్యారెల్ కు 32 డాలర్లు పలికింది. ప్రపంచ బెంచ్ మార్క్ ముడి చమురు 3.6 శాతం తగ్గి 31.78 డాలర్లకు చేరుకుంది.డాలర్ ఇండెక్స్ ఆరు ప్రధాన కరెన్సీలతో గత ముగింపుతో పోలిస్తే బలంగా వుంది.మరోవైపు కరోనావైరస్ మహమ్మారి వ్యాప్తిపై పోరాటంలో భాగంగా 21 రోజుల లాక్ డౌన్ పదిహేనవ రోజుకు చేరింది. దేశంలోని వ్యాపారాలను, ఆర్థిక కార్యకలాపాలను తీవ్రంగా దెబ్బతీసిన లాక్‌డౌన్ ను వచ్చే వారం ప్రభుత్వం ఎత్తివేస్తుందా లేదా అనేదానిపై అనిశ్చితి కొనసాగుతోంది. దీంతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలనుంచి పతనమైన చివరికు నష్టాలతో ముగిసాయి. కరోనావైరస్ మహమ్మారి నేపథ్యంలో ట్రేడింగ్ గంటలను కుదించారు. ఏప్రిల్ 17 వరకు ఉదయం 10నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పనిచేస్తాయి.

# కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు చర్యలు

### గ్రేటర్‌హైదరాబాద్ పరిధిలో 12 కంటైన్‌మెంట్ క్లస్టర్స్

హైదరాబాద్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు గ్రేటర్‌హైదరాబాద్ పరిధిలో 12 కంటైన్‌మెంట్ క్లస్టర్స్‌ను ఏర్పాటు చేసినట్టు జీహెచ్ఎంసి కమిషనర్ లోకేశ్‌కుమార్ తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పోలీసు, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి జీహెచ్ఎంసి ఉద్యోగులు పనిచేస్తున్నట్టు తెలిపారు. నగరంలోని రాంగోపాల్‌పేట, షేక్‌పేట, రెడ్‌హిల్స్, మలక్‌పేట, సంతోష్‌నగర్, చాంద్రాయణగుట్ట, అల్వాల్, మూసాపేట, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, గాజుల రామారం, మయూరీనగర్, యూసుఫ్‌గూడ, చందానగర్ ఉన్నాయి. కొవిడ్-19 పాజిటివ్ కేసులు ఈప్రాంతాల్లోనే 89 కేసులు నమోదయినట్టు కమిషనర్ వివరించారు. కంటైన్‌మెంట్ క్లస్టర్స్‌లో శానిటేషన్, క్రిమిసంహారక స్ప్రేయింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు. అలాగే ప్రతి క్లస్టర్‌లో ఉన్న ఇండ్లను వైద్య ఆరోగ్యశాఖ, జీహెచ్ఎంసి బృందాలు రెగ్యులర్‌గా సందర్శించి కొవిడ్19 లక్షణాలున్న వారిని గుర్తించి వైద్య పరీక్షలు చేయించనున్నట్టు తెలిపారు. క్లస్టర్లలో పటిష్టమైన బారికేడింగ్‌తోప్రజల రాకపోకలపై నిఘా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ అంశంపై హైదరాబాద్‌పోలీస్ కమిషనర్‌అంజనీకుమార్‌తో చర్చించినట్టు తెలిపారు. నిర్ణీత కాలం వరకు బారికేడింగ్, బందోబస్తు చర్యలు ఉంటాయని తెలిపారు. మర్కజ్ నుంచి వచ్చిన 593 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 63 మందికి కరోనా పాజిటివ్ వచ్చిందని తెలిపారు. వారి ద్వారా మరో 45 మంది కుటుంబ సభ్యులకు సోకినట్టు తెలిపారు. ప్రస్తుతం కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య తగ్గే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. కొవిడ్-19 లక్షణాలు ఉన్న వారికి వైద్యపరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఐసోలేషన్ తరలించనున్నట్టు తెలిపారు.

# ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

### -కరోనా బాధితులకు మంత్రి పరామర్శ

సూర్యాపేట,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): ఆత్మవిశ్వాసంతో ఎలాంటి వ్యాధినైనా తగ్గించుకోవచ్చని విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట నియోజక వర్గంలోని ఇమాంపేటలో ఉన్న సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాన్ని బుధవారం సందర్శించారు. కరోనా వైరస్ అనుమానంతో క్వారంటైన్‌గా మారిన సంక్షేమ వసతి గృహంలో వైద్యం పొందుతున్న వారిని మంత్రి పరామర్శించారు. ఈ తరహా అనుమానితుల్లో అవగాహన పెంపొందించి ఆత్మవిశ్వాసాన్ని పెంచగలిగితే కరోనాను అధిగమించడం సులభమవుతుందని ఆయన పేర్కొన్నారు. కరోనా వైరస్ అనుమానంతో చికిత్స పొందుతున్న వారితో మంత్రి జగదీశ్‌రెడ్డి స్వయంగా మాట్లాడి వారి అనుభవాలను తెలుసుకున్నారు. కరోనా బారిన పడడం అన్నది తెలిసి జరగేదికాదని, తెలియకుండా జరిగిన పొరపాటుకు క్వారంటైన్‌లో ఉండి తగిన చికిత్సలు పొందడవే నివారణోపాయమని సూచించారు. అందుకు మనోధైర్యమే శ్రీరామరక్ష అని చెప్పారు. కేవలం కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నామన్న చింత వదిలి సమాజానికి మేలు చేస్తున్నామన్న కోణంలో ఆలోచించాలని చెప్పారు. తద్వారా జన బాహుళ్యంలోకి రావడానికి సులువు అవుతుందని హితవు చెప్పారు. వసతి గృహంలో కొన్ని ఇబ్బందులున్నాయని చికిత్స పొందుతున్నవారు మంత్రికి వివరించారు. ఈసందర్భంగా మంత్రి వెంట రాజ్యసబ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.




సూర్యాపేట జిల్లా ఇమాంపేటలోని క్వారంటైన్‌లో చికిత్స తీసుకుంటున్న వారిని పరామర్శించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి.

## గుంటూరు నగరంలో కఠిన ఆంక్షలు

### లాక్‌డౌన్ ఉల్లంఘనలపై కేసులు

గుంటూరు,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): గుంటూరు నగరంలో లాక్‌డౌన్‌తో బోసిపోయింది. ఆంక్షలు కఠినంగా అమలు చేస్తున్నారు. ప్రజలు బయటకు రాకుండా చర్యలు తీసుకున్నారు. జిల్లాలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నాయి.ఇక్కడ పాజిటివ్ కేసు అధిక సంఖ్యలో నమోదు కావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మంగళదాస్‌నగర్, ఆటోనగర్, సంగడిగుంట, ఆనందపేట, దర్గామాన్యం, శ్రీనివాసరావుతోట, బుచ్చయ్యతోట, కుమ్మరిబజారు, నల్లచెరువు ప్రాంతాలను మొత్తం అధికారులు 11 కంటైన్మెంట్ జోన్లుగా విభజించారు. కరోనా పాజిటివ్ కేసులు నమోదైన ఇంటి పక్కన పదివేల గృహాలు ఉండగా, ఒక్క కిలోమీటరు దూరంలో 89వేల కుటుంబాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మొత్తం ఈ ప్రాంతాల్లో ఆంక్షలు కఠినంగా అమలు చేస్తున్నారు.ఇళ్లల్లో నుంచి ప్రజలు బయటకు రావద్దని కలెక్టర్ ఐ.శామ్యూల్ ఆనంద్‌కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా అనురాధ ఇప్పటికే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గుంటూరు నగరంలో మొత్తం 27 కేసులు నమోదవ్వగా మంగళగిరి, మాచర్ల మున్సిపాలిటీలు, అచ్చంపేట, తురకపాలెం, కారంపూడి ప్రాంతాల్లో 14 కేసులు వెలుగు చూశాయి. ఈ క్రమంలో మొత్తంగా జిల్లాలో కేసుల సంఖ్య 41కి చేరింది. తాజాగా విదేశాల నుంచి వచ్చిన వ్యక్తికి కరోనా పాజిటివ్ నిర్ధారణయ్యింది. మిగిలినవి ఢిల్లీ వెళ్లి వచ్చిన వారు ఉన్నారు. ఇందులో గతంలో వచ్చిన పాజిటివ్ కేసులకు సంబంధించి వారి కుటుంబ సభ్యులు, క్లోజ్ కాంటాక్ట్స్ ఉండటం కలవర పెడుతోంది. ప్రజలు అనవసరంగా బయటకు వస్తే కేసులు నమోదు చేస్తామని అర్బన్ ఎస్పీ రామకృష్ణ హెచ్చరికలు జారీ చేశారు. కంటైన్మెంట్ ప్రాంతాల్లో నిత్యవసర వస్తువులు, కూరగాయలు, పాలకు ఇబ్బంది లేకుండా సరఫరా చేసేలా అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. కరోనా పాజిటివ్ వచ్చిన వ్యక్తుల ప్రైమరీ కాంటాక్ట్‌లపైన అధికారులు ప్రధానంగా దృష్టి సారించారు. దాదాపు 75 శాతానికిపైగా కరోనా పరీక్షలు పూర్తయినట్లు సమాచారం. ప్రధానంగా రెడ్‌జోన్ ప్రాంతాల్లో ప్రతిరోజూ ఇంటింటి సర్వే చేస్తూ దగ్గు, జలుబు ఉన్నవారిని, విదేశాలు, ఢిల్లీ లింకులు ఉన్నవారిని గుర్తించి వైద్య పరీక్షలు చేసేలా ఏర్పాట్లు చేశారు. రెడ్‌జోన్ ప్రాంతాల్లో ర్యాండమ్‌గా శాంపిళ్ల తీస్తున్నారు.

## జిల్లాలో కరోనా కట్టడికి కఠిన చర్యలు

### క్వారంటైన్‌లో సిబ్బందితో సత్వర పరీక్షలు

ఒంగోలు,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): జిల్లాలో కరోనా అత్యధికంగా ప్రబలే అవకాశం ఉండటంతో కఠిన చర్యలు తీసుకోనున్నారు. లాక్‌డౌన్‌ను మరింత కఠినతరం చేయనున్నారు. ఇప్పటికే కంటైన్మెంట్ జోన్లుగా ప్రకటించిన ప్రాంతాల్లో లాక్‌డౌన్‌ను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారు. అయితే జిల్లాను రెడ్ జోన్‌గా కేంద్రం ప్రకటించినందున లాక్‌డౌన్ నిబంధనల్లో మార్పులు చేయనున్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ 24 పాజిటివ్ కేసులు నమోదు కాగా, వీటిలో 23 కేసులు ఢిల్లీ నిజాముద్దీన్ ప్రార్థనతో సంబంధం ఉన్నవే ఉన్నాయి. నిజాముద్దీన్ మర్కజ్‌కు వెళ్లివచ్చిన వారిని, వారితో సన్నిహితంగా ఉన్నవారిని జిల్లా అధికారులు గుర్తించి క్వారంటైన్‌కు తరలిస్తున్నారుపాజిటివ్ కేసులు ఎక్కువగా నమోదవుతుండటంతో కేంద్ర ప్రభుత్వం ప్రకాశం జిల్లాను రెడ్ జోన్ పరిధిలోకి తీసుకువచ్చింది. రోజురోజుకూ పాజిటివ్ కేసులు పెరుగుతుండటంతో అప్రమత్తమైన కేంద్రం తగు చర్యలను సూచించింది. కొనకనమిట్ల మండలం వెలిగండ్ల గ్రామానికి చెందిన యువకుడు ఢిల్లీలో మానవాభివృద్ధి శాఖలో పనిచేస్తున్నాడు. కరోనా లక్షణాలు ఉండటంతో ఈ నెల ఒకటో తేదీన ఒంగోలు జీజీహెచ్‌లో చేర్చారు. పరీక్షల అనంతరం కరోనా పాజిటివ్‌గా తేలడంతో కుటుంబ సభ్యులను కూడా జీజీహెచ్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. శాంపిల్స్ నివేదికలు రావాల్సి ఉందని ఒంగోలు జీజీహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ డి.శ్రీరాములు తెలిపారు. ఇప్పటి వరకు 339 శాంపిల్స్ నెగటివ్‌గా నిర్ధారణ అయ్యాయని చెప్పారు. పాజిటివ్ వ్యక్తులందరూ ఆరోగ్యంగా ఉన్నారని పేర్కొన్నారు. కొన్ని కేసులను కిమ్స్ వైద్యశాలకు తరలించామన్నారు. ఒకరికి ఇతర అనారోగ్య కారణాలు ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. వైరస్ పాజిటివ్ వ్యాధిగ్రస్తులకు చికిత్స చేసేందుకు అనుభవం ఉన్న వైద్యులు 30 మంది, నైపుణ్యం కలిగిన 56 మంది నర్సులను నియమించారు. ఇప్పటి వరకు 311 మందిని ఐసీయూలో అడ్మిట్ చేశారు.

చీమకుర్తిలోని బీవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలోని కరోనా క్వారంటైన్ సెంటర్‌లో ఆటో శానిటైజర్ టన్నెల్ ఏర్పాటు చేశారు. క్వారంటైన్ సెంటర్‌లో కరోనా అనుమానిత లక్షణాలు కలిగిన వ్యక్తులకు ఆహారం, మంచినీరు, వైద్యం, ఇతర అవసరాలు తీర్చేందుకు రాకపోకలు సాగించే వ్యక్తుల రక్షణ కోసం ఈ ఆటో శానిటైజర్ టన్నెల్ ఏర్పాటు చేశారు.

## పశ్చిమలో కొనసాగుతున్న లాక్‌డౌన్

### -క్వారంటైన్‌పై మంత్రి ప్రత్యేక దృష్టి

ఏలూరు,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): కరోనా ప్రభావిత రెడ్‌జోన్‌లుగా ప్రకటించిన ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి.. ఆ ప్రాంతాలకు వైద్య అధికారులను నియమించాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్లనాని ఆదేశించారు. విదేశాల నుంచి వచ్చిన వారు, ఢిల్లీ మత ప్రార్థనలకు వెళ్లి వచ్చిన వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాజిటివ్ వచ్చిన వ్యక్తులు నివసించే ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు చేపట్టాలన్నారు.రెడ్‌జోన్ ప్రాంతాల్లో ప్రతి రోజు సర్వే చేయాలని, ఏవరికైనా ఆరోగ్యం సరిగా లేకపోతే వెంటనే వైద్య సేవలందించేలా చర్యలు తీసుకోవాలని నాని ఆదేశించారు. ఏలూరు మొత్తం మరోసారి సర్వే చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని.. దానిపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. రెడ్‌జోన్‌లో చేపడుతున్న శానిటేషన్ పనులపై ఆరా తీశారు. క్వారంటైన్‌కు అందరూ సహకరించాలని, లేదంటే చట్టపరమైన చర్యలకు సిద్ధం కావాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రభుత్వం మినహాయింపు ఇచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని స్పష్టం చేశారు. నగరంలోని నిత్యావసరాలు విక్రయించే షాపుల వద్ద ధరల పట్టికలు చిన్నవిగా ఉన్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయని, ఇలాంటి సమయంలో బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని జాయింట్ కలెక్టర్ కె.వెంకటరమణరెడ్డిని ఆదేశించారు. చేపల మార్కెట్‌లో విక్రయాల తీరు దారుణంగా ఉందని, మార్కెట్లలో అమ్మకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

## ప్రవేశానికి నిరాకరణ.. సూపర్‌మార్కెట్ నిర్వాహకులపై కేసు నమోదు

హైదరాబాద్,ఏప్రిల్ 9 : నగరంలోని వనస్థలిపురంలో గల సూపర్‌మార్కెట్ నిర్వాహకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. సూపర్‌మార్కెట్ మేనేజర్‌తో పాటు ఇద్దరు సెక్యూరిటీ గార్డులను అదుపులోకి తీసుకున్నారు. ఘటన వివరాలిలా ఉన్నాయి. స్థానికంగా నివాసం ఉండే మణిపూర్ వాసులు ఇద్దరు నేడు నిత్యావసరాల కొనుగోలు నిమిత్తం సూపర్ మార్కెట్‌కు వెళ్లారు. కాగా వీరిని విదేశీయులుగా భావించిన సెక్యూరిటీ గార్డులు లోపలికి వెళ్లకుండా ఆపారు. తాము ఈ దేశస్థులమేనని ఆధార్ గుర్తింపును చూపినా స్టోర్‌లోకి అనుమతించలేదు. దీంతో చేసేది లేక వారు ఖాళీ చేతులతోనే వెనుతిరిగి వెళ్లారు.

ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు వ్యక్తుల స్నేహితుడొకరు మంత్రి కేటీఆర్‌కు ట్విట్టర్ ద్వారా ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన మంత్రి చర్యలు తీసుకోవాల్సిందిగా డీజీపీని కోరారు. జాత్యాహంకారం ఏ రూపంలో ఉన్నా సహించేది లేదన్నారు. ఇలాంటివి మున్ముందు జరగకుండా కమిషనర్లు, ఎస్పీలకు సూచించాలని తెలిపారు. స్పందించిన పోలీసులు చర్యలు తీసుకున్నారు. వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌లో సూపర్ మార్కెట్ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. ఇలాంటి ఘటనలను సహించేది లేదని రాచకొండ సీపీ మహేశ్ భగవత్ అన్నారు. ఎవరైనా వివక్ష చూపితే 94906 17234 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాల్సిందిగా సూచించారు.



# మరికొన్ని రోజులు లాక్‌డౌన్ తప్పదు

### కరోనాపై రాజకీయాలకు అతీతంగా పోరు
### అమెరికాకు మందులు ఎగుమతి చేస్తే స్థాయిలో భారత్
### నిజామబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

నిజామాబాద్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): మరికొన్ని వారాలు లాక్‌డౌన్ కొనసాగుతుందని.. అందుకు ప్రజలంతా సహకరించాలని బీజేపీ ఎంపీ అరవింద్ ప్రజలను కోరారు. సామాజిక దూరం పాటించడంతో పాటు ప్రజలు ఇళ్లను వదిలి రాకుంటేనే కరోనాను అదుపులోకి తీసుకుని రాగలమని అన్నారు. తెలంగాణలో కరోనా ప్రభావం తీవ్రంగా ఉందన్నారు. జనాభా ఎక్కువగా ఉన్న ఉత్తర ప్రదేశ్ కన్నా మన దగ్గరే కేసులు ఎక్కువగా నమోదవుతుండటం అందోళన కల్గించే అంశమన్నారు.మార్కజ్ వెళ్లిన వారి కారణంగానే నిజామబాద్ జిల్లాలో కరోనా వైరస్ వ్యాపించిందన్నారు. కీలక సమయంలో అధికారులపై రాజకీయ నేతల ఒత్తిడి సరైంది కాదన్నారు.అధికారులకు సహకరించాల్సిందిగా ఎంఐఎం,టిఆర్ఎస్ పార్టీలను కోరుతున్నామన్నారు.

కరోనా అనుమ నితులను క్వారైంటైన్‌కు తరలించేం దుకు సహకరించాలన్నారు. కరోనా కట్టడి చేసే విషయంలో అధికారులకు స్వతంత్రత ఇవ్వా లన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కరో నా నివారణ చర్యలు భేష్‌గ్గా ఉన్నా యన్నా రు. అందరూ ఇళ్లలోనే ఉండి లాక్ డౌన్ నిబంధనలు పాటించాలని కోరా రు. రాజకీయాలకు అతీతంగా కరోనాపై పోరా టం చేయల్సిన సమయం ఇదన్నారు. గురు తవారం జిల్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ మాట్లాడ ుతూ.. జనాభా ఎక్కువ ఉన్న ఉత్తర ప్రదేశ్ కంటే తెలంగాణలో అధిక కేసులు నమో దవ్వడం ఆదోళన కలిగించే అంశమన్నారు. కరోనాపై ప్రజల సహకారమే ముఖ్యమ న్నారు. అమెరి కాకు మందులు సప్లయ్ చేసే స్థాయికి మన దేశాన్ని తీసుకెళ్లిన మోదీ నాయకత్వం లో పని చేయటం ఆనందంగా ఉందన్నారు. కరోనాపై కేంద్రం ఎప్పటికప్పుడు పార్లమెంటు సభ్యులతో చర్చిస్తోందని ఎంపీ అరవింద్ స్పష్టం చేశారు. ఇకపోతే రైతులకు గన్ని బ్యాగులు అందించటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అరవింద్ విమర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వానికి ముందు చూపు లేదని, టమాట రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎంపీ అర్వింద్ సూచించారు.

# లాక్‌డౌన్‌పై మరింత లోతుగా చర్చ

### సిఎంలతో మరోమారు చర్చించనున్న ప్రధాని
### ఇప్పటికిప్పుడు ఎత్తివేతతో తీవ్ర నష్టం
### ఫ్లోర్ లీడర్లతో చర్చలో పరిస్థితులపై ప్రధాని ఆరా

న్యూఢిల్లీ,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తున్న తరుణంలో ఏప్రిల్ 14న లాక్‌డౌన్ ఎత్తివేయడం సాధ్యం కాదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఒకేసారి లాక్‌డౌన్ ఎత్తివేయలేమని.. ఈ విషయంపై సలహాలు అన్నిటినీ పరిగణనలోకి తీసుకుంటున్నామన్నారు.

ఈ మేరకు.. త్వరలోనే ముఖ్యమంత్రులతో చర్చిస్తానని తెలిపారు. మానవాళి మనుగడకు సవాలుగా పరిణమించిన కరోనా వైరస్ కారణంగా దేశంలో నెలకొన్న పరిస్థితులను సమీక్షించేందుకు పార్లమెంటు ఫ్లోర్ లీడర్లతో ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మార్చి 24న విధించిన లాక్‌డౌన్ ఎత్తివేత గడువు సమీపించడం సహా దేశంలో నానాటికీ కరోనా కేసుల సంఖ్య పెరిగిపోతున్న నేపథ్యంలో బుధవారం ఆయన ఈ మేరకు చర్చలు జరిపారు. దేశంలో కరోనా వైరస్ విజృంభన, లాక్‌డౌన్ అమలు చేస్తోన్న అంశాలపై అఖిలపక్ష పార్టీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. లోక్‌సభ, రాజ్యసభలలో కనీసం 5 మంది ఎంపీలున్న పార్టీల నాయకులతో ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చించారు. మార్చి 24 న ప్రధాని మోడీ ప్రకటించిన 21 రోజుల లాక్‌డౌన్ ఏప్రిల్ 14తో ముగియనుంది, అయితే చాలా రాష్ట్రాలు పొడిగింపును కోరాయి., కరోనా కేసుల్లో పెరుగుదల రాబోయే వారాల్లో ఇన్‌ఫెక్షన్ పెరిగే అవకాశం ఉందని హెచ్చరికల అభిప్రాయాలు వచ్చాయి. దేశంలో కేసుల నమోదు సంఖ్య పెరగడంతో కరోనా వైరస్ పోరాటంపై వీడియోకాన్ఫరెన్స్‌లో చర్చించారు. కరోనా వైరస్‌తో దేశంలో ఇప్పట్టి వరకు 149 మరణాలు నమోదయ్యాయి. కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ అలాగే కాంగ్రెస్ గులాం నబీ ఆజాద్, తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు సుదీప్ బందోపాధ్యాయ, శివసేన నాయకుడు సంజయ్ రౌత్, సమాజ్ వాదీ పార్టీ రామ్ గోపాల్ యాదవ్, బిఎస్పి నాయకుడు ఎస్సీ మిశ్రా, లోక్ జనశక్తి పార్టీ చిరాగ్ పాస్వాన్, ఎన్‌సిపి చీఫ్ శరద్ పవార్, డిఎంకె నాయకుడు టిఆర్ బాలు, టిఆర్ఎస్ నేత కేశవరావు, వైకాపా ఎంపి విజయసాయి రెడ్డి తదితరులు కాన్ఫరెన్స్ పాల్గొన్నారు.

# టెక్నాలజీ వినియోగంతో ముందుకుసాగుతున్న కరీంనగర్ పోలీసులు

కరంనగర్,ఏప్రిల్ 9(నేటినిజం ప్రతినిది):శాంతిభద్రతల పరిరక్షణ రీత్యా అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ తమకుతామేసాటి అని కరీంనగర్ కమీషనరేట్ పోలీసులు నిరూపించుకుంటున్నారు. కరోనా వైరస్‌వ్యాప్తి నేపథ్యంలో లాక్‌డౌన్, రాత్రి వేళల్లో కర్ఫ్యూలు అమలవుతున్న విషయం విదితమే.

కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి లాక్‌డౌన్, కర్ఫ్యూ అమలవుతున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నారు. కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని పరిస్థితులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ముందుకుసాగుతూ పటిష్టంగా లాక్‌డౌన్, కర్ఫ్యూలను అమలుచేస్తున్నారు. ఒకవైపు డ్రోన్‌కెమెరాలను వినియోగిస్తూ, మరోవైపు కమాండ్‌కంట్రోల్ వాహనం ద్వారా పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ జనం గుంపులుగా జమకూడి ఉండే ప్రాంతాలను గుర్తిస్తూ ఆయా ప్రాంతాలలో విధులను నిర్వహిస్తున్న పోలీసులకు సమాచారం అందిస్తూ అక్కడ ఉన్నవారిని చెదరగొట్టడం జరుగుతున్నది. కమీషనరేట్ పోలీసులు టెక్నాలజీ వినియోగంలో సఫలీకృతం అవుతూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. లాక్‌డౌన్, కర్ఫ్యూల అమలులో రాష్ట్రవ్యాప్తంగా కమీషనరేట్ పోలీసులు ముందున్నారు. రాష్ట్ర డిజిపి మహేందర్‌రెడ్డి ఈమేరకు పోలీస్ కమీషనరేట్‌లో తీసుకుంటున్న చర్యలను వివిధ జిల్లాలకు చెందిన అధికారులకు వివరించడం గర్వకారణం.

లాక్‌డౌన్, కర్ఫ్యూల అమలును ప్రత్యక్షంగా పరిశీలిస్తున్న పోలీస్ కమీషనర్



గతంలో ప్రజల రక్షణ,భద్రతలో దేశవ్యాప్తంగా నాల్గవస్థానం, ప్రజల సమస్యలపై సత్వరం స్పందిస్తూ సేవల ందించడంలో దేశవ్యాప్తంగా ఎనిదవస్థానం, రాష్ట్రంలో మొదటి స్థానాన్ని కమీషనరేట్‌లోని చొప్పదండి పోలీసులు సాధించిన విషయం విదితమే. లాక్‌డౌన్, రాత్రివేళల్లో కర్ఫ్యూల అమలకోసం టెక్నాలజీ వినియోగంతోమందుకుసాగుతున్న పోలీసులు ప్రజలు సడలింపుల సమయాలలోనే మాత్రమే బయటకు వచ్చి నిత్యావసర వస్తువులను కొనంగోలుచేసుకుని ఇళ్ళలోకి వెళ్ళి స్వీయ నిర్భంధాన్ని పాటించాలని కోరుతున్నారు.

**పోలీసులకు శానిటైజర్లు అందజేత**

కరీంనగర్‌లోని మహింద్ర మోటార్‌లైన్ సంస్థ లాక్‌డౌన్, కర్ఫ్యూల అమలులో రేయింబవళ్ళు శ్రమిస్తున్న పోలీసుల కోసం శానిటైజర్లను గురువారం నాడు ఆసంస్థ డైరెక్టర్ సునీల్ కోకిలవాని ఆదేశాల మేరకు స్థానిక బ్రాంచి మేనేజర్ వడ్లూరి రాజు గురువారం నాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డికి శానిటైజర్లను అందజేశారు. పోలీసుల సేవలను గుర్తించి శానిటైజర్లను అందించిన సంస్థనిర్వాహకులను పోలీస్ కమీషనర్ అందజేశారు.

# కరోనా నియంత్రణకు సహకరించండి

### అలాగే ఇరుదేశాల మధ్య క్రికెట్ నిర్వహించాలి
### భారత్‌ను కోరిన క్రికెటర్ షోయబ్ అక్తర్ వినతి

కరాచీ,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): తమ దేశంలో కరోనా వైరస్‌ను నియంత్రించడానికి భారత్ సాయం చేయాలంటూ పాకిస్తాన్ మాజీ క్రికెటర్, రావల్పిండి ఎక్స్‌ప్రెస్‌గా సుపరిచితమైన షోయబ్ అక్తర్ విన్నవించాడు. ప్రస్తుతం పాకిస్తాన్ విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటుందని, కరోనా వైరస్ బారిన పడిన బాధితులకు చికిత్స అందించేందుకు తగినన్ని వెంటిలేటర్లు కూడా లేవన్నాడు. ఈ విషయంలో తమను భారత్ ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు. 'మాకు ప్రస్తుతం 10వేలకు పైగా వెంటిలేటర్లు అవసరం. వెంటిలేటర్లు లేక మా దేశం మరణాల రేటు ఎక్కువగా ఉంది. ఈ విషయంలో సాయం చేయడానికి భారత్ ముందుకు రావాలి

. ఇరు దేశాల మధ్య ఉన్న విభేదాలను పక్కన పెట్టి మానవతా కోణంలో మాకు సాయం చేయండి. మిగతా

వైద్యపరమైన మౌలిక సదుపాయాల విషయంలో భారత్ చొరవచూపాలి. ఈ విషయంలో ఇరు దేశాలు ఏకం కావాలి' అని అక్తర్ కోరాడు.

ఇప్పటివరకూ పాకిస్తాన్‌లో 4,263 మందికి కరోనా పాజిటివ్ రాగా, అందులో సుమారు 60 మంది మృత్యువాత పడ్డారు. గత 24 గంటల్లోనే నలుగురు ప్రాణాలు కోల్పోయారు.

అదే సమయంలో భారత్-పాకిస్తాన్‌ల మధ్య వన్డే సిరీస్ జరపాలను ప్రతిపాదనను కూడా అక్తర్ తీసుకొచ్చాడు. ప్రస్తుతం భారత్‌తో పాటు పాకిస్తాన్‌లోనూ కరోనా ప్రభావం తీవ్ర స్థాయిలో ఉందని, దాంతో ఇరు దేశాలు మూడు వన్డేల సిరీస్ ఆడితే విరాళాలు సేకరించవచ్చన్నాడు. ఈ విరాళాలు ఇరు దేశాలు కరోనాపై చేస్తున్న పోరాటంలో ఉపయోగపడతాయని అక్తర్ అభిప్రాయపడ్డాడు. ఈ మ్యాచ్‌లను ప్రేక్షకుల్ని అనుమతించకుండా టీవీల్లో వీక్షించే విధంగానే పరిమితం చేయాలన్నాడు. తటస్థ వేదికగా దుబాయ్‌ను అక్తర్ సూచించాడు. 2007 తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ఎటువంటి ద్వైపాక్షిక క్రికెట్ సిరీస్ జరుగలేదు. ఐసీసీ నిర్వహించే ఈవెంట్లలో, ఆసియా కప్‌లో మాత్రమే ఇరు దేశాలు తలపడుతున్నాయి.

# నిజామాబాద్‌లో పెరిగిన కరోనా పాజిటివ్ కేసులు

### -జిల్లాలో కరోనా కేసులు 47కు చేరాయి

నిజామాబాద్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): నగరంలో తాజాగా గురువారం మరో 8 కరోనా పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి. దీంతో నిజామాబాద్ జిల్లాలో కరోనా కేసులు 47కు చేరాయి. ఇక్కడ ఢిల్లీలో మత ప్రార్థనలకు వెళ్లి వచ్చినవారు ఎక్కువకావడంతో కేసులు సంఖ్య పెరిగిందని అధికారులు భావిస్తున్నారు. 47లో ఢిల్లీ నుంచి వచ్చినవారిలో 25 కేసులు నమోదయ్యాయి. ఐదు రోజులుగా జిల్లాలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. 172 మందికి చెందిన శాంపిల్స్ పరిశీలనలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు జిల్లా వ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించారు. నిజామాబాద్ నగరంలో 15 కరోనా ప్రభావిత ప్రాంతాలుగా అధికారులు గుర్తించారు. ఆ కాలనీలను పూర్తిగా నిర్బంధించారు. గట్టి ఆంక్షలు అమలు చేస్తున్నారు. ఇదిలావుంటే లాక్‌డౌన్ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద వాహనదారులకు, పాదచారులకు ఇందల్వాయి గంగపుత్ర సంఘం అన్నదానం ఏర్పాటు చేసింది. నాగపూర్ నుంచి హైదరాబాద్‌కు అదేవిధంగా హైదరాబాద్ నుంచి నిజామాబాద్ మీదుగా మహారాష్ట్ర వెళ్లే వాహనదారులకు నిర్వాహకులు ప్రత్యేకంగా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. దేశంలో ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకుండా దాతలు, స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాల్సిందిగా ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. తమ వంతు సహకారంగా అన్నార్థులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, గంగాపుత్ర యూత్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ కుమార్, సభ్యులు శ్యాంసుందర్, భవిష్, భరత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# కరోనా నిర్ధారణలో ఎన్నారై కృషి

### -సాఫ్ట్వేర్ ద్వారా ప్రత్యేక పద్దతి

న్యూఢిల్లీ,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): ప్రపంచ వ్యాప్తంగా కరోనా రోజూ వేల మందికి సోకుతున్నది. అనుమానితులకు జరుపుతున్న పరీక్షలు మాత్రమే వందల్లోనే ఉంటున్నాయి. దాంతో ఎవరికి కరోనా ఉందో ఎవరికి లేదో తెలుసుకోవటం చాలా కష్టంగా మారింది. ఇప్పుడు నిర్వహిస్తున్న పరీక్షల విధానంలో ఫలితం రావటానికి కనీసం 24గంటలు పడుతున్నది. ఈ నేపథ్యంలో కరోనా పరీక్షలను అత్యంత వేగంగా నిర్వహించే మార్గాలను పరిశోధకులు అన్వేషిస్తున్నారు. ఈ విషయంలో అమెరికాకు చెందిన ఓ శాస్త్రవేత్త అద్భుతమే సాధించినట్లు తెలుస్తున్నది. చాతీ భాగంలో ఎక్స్‌రే తీయటం ద్వారా క్షణాల్లో కరోనా ఉందో లేదో తెలుసుకొనే విధానాన్ని రూపొంది ంచినట్లు భారతీయ అమెరికన్ భరత్ నారాయనన్ ప్రకటించారు.

యూనివర్సిటీ ఆఫ్ డేటన్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన భరత్ కృత్రిమ మేధ ఆధారంగా పనిచేసే ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. దీని సహాయంతో అనుమానిత రోగికి ఎక్స్‌రే నిర్వహించి కరోనా ఉందోలేదో తెలుసుకోవచ్చని నారాయనన్ తెలిపారు. డీప్ లెర్నింగ్ ఆల్గరిథమ్ ద్వారా జరిగే రోగ నిర్ధారణ ప్రక్రియలో తాను రూపొందించిన సాఫ్ట్‌వేర్ కీలకమైనదని పేర్కొన్నారు.

# బహిరంగంగా ఉమ్మేయడం నిషేధం

### కరోనా వ్యాప్తి నిరోధానికి ప్రభుత్వం చర్యలు

హైదరాబాద్,ఏప్రిల్8(ఆర్ఎన్ఎ): కరోనా వ్యాప్తికి తెలంగాణ సర్కార్ కఠిన నిబంధనలు అమలు చేయబోతున్నది. ఇకముందు బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మేయడాన్ని నిషేధించింది. రాష్ట్రంలో కరోనా వైరస్ నివారణకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న వేళ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే కరోనా వైరస్ వంటి వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంది. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మడంపై తెలంగాణ ప్రభుత్వం తాజా నిషేధం విధించింది. రోడ్లు, సంస్థలు, కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి ఊయటం నేరమని ప్రభుత్వం హెచ్చరించింది. 'ప్రస్తుతం కోవిడ్-19 మహమ్మారి ప్రబలుతోంది. వ్యక్తిగత శుభ్రతతో పాటు బహిరంగ ప్రదేశాల్లో పరిశుభ్రత తప్పనిసరి. అనారోగ్యకరమైన అలవాట్లను మానుకోవాలి. ప్రజారోగ్యం, వైరస్‌లు, తదితర వ్యాధుల వ్యాప్తి, భద్రత దృష్ట్యా బహిరంగ ప్రదేశాల్లో పాన్, గుట్కా, పొగాకు ఉత్పత్తులు నమిలి ఉమ్మడంపై ప్రభుత్వ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుందని' తెలంగాణ ఆరోగ్యశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.

# పురిటి నొప్పులతో బాధపడుతున్న నిండు గర్భిణిని

### ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్న పోలీసులు

కరంనగర్,ఏప్రిల్ 9(నేటినిజం ప్రతినిది):తాము శాంతిభద్రతల పరిరక్షణ విధులకు మాత్రమే పరిమితంకాదు. పరిస్థితుల తీవ్రతను బట్టి మానవతా హృదయంతో స్పందించి సేవలందిస్తున్నామంటూ మరోసారి చాటి చెప్పారు కరీంనగర్ కమీషనరేట్ పోలీసులు. పురిటినొప్పులతో బాధపడుతున్న మహిళను పెట్రోలింగ్ వాహనంలో బుధవారం ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్న సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలాఉన్నాయి.

లాక్‌డౌన్‌లో భాగంగా కరీంనగర్‌లోని అజ్మత్‌పురా ప్రాంతంలో బందోబస్తు విధులను నిర్వహిస్తున్న కమీషనరేట్ విఆర్‌లో ఉన్న ఎస్ఐ కరుణాకర్‌రావు, సిబ్బంది పురిటినొప్పులతో బాధపడుతున్నదనే సమాచారాన్ని అందుకుని, సత్వరం స్పందించి తమ పెట్రోలింగ్ వాహనంలో సదరు గర్భిణిని ఆసుపత్రికి తరలించారు. గర్భిణిని ఆసుపత్రకి తరలించిన ఎస్ఐ కరుణాకర్‌రావు, కానిస్టేబుల్ ప్రశాంత్, హోంగార్డులు సత్తయ్య, ఖలీలను పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి అభినందించడంతోపాటు వారికి రివార్డులను ప్రకటించారు.

# సన్‌రైజర్స్ హైదరాబాద్ 10 కోట్ల విరాళం

హైదరాబాద్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్‌పై పోరాడేందుకు క్రీడాకారులతో ఆయా సంఘాలు ముందుకొస్తూనే ఉన్నాయి. సామాజిక బాధ్యతగా తమ వంతు పాత్ర పోషిస్తున్నాయి. ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్ఆర్‌హెచ్) కొవిడ్-19 రిలీఫ్ ఫండ్‌కు రూ.10 కోట్లు విరాళమిస్తున్నట్లు గురువారం ట్విట్టర్‌లో ప్రకటించింది. క్లిష్ట సమయాల్లో పేద ప్రజలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన ఎస్ఆర్‌హెచ్..మిగతా జట్లకు ఆదర్శంగా నిలుస్తున్నది. సన్‌రైజర్స్ హైదరాబాద్ సహాయాన్ని జట్టు కెప్టెన్ డేవిడ్ వార్నర్ అభినందించాడు. ' ఇది చాలా బాగుంది, వెల్‌డన్ సన్ టీవీ గ్రూప్ అ సన్‌రైజర్స్' అంటూ ట్వీట్ చేశాడు.

# గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



నిజామాబాద్ , ఏప్రిల్ 9: లాక్‌డౌన్ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద వాహనదారులకు, పాదచారులకు ఇందల్వాయి గంగపుత్ర సంఘం అన్నదానం ఏర్పాటు చేసింది. నాగపూర్ నుంచి హైదరాబాద్‌కు అదేవిధంగా హైదరాబాద్ నుంచి నిజామాబాద్ మీదుగా మహారాష్ట్ర వెళ్లే వాహనదారులకు నిర్వాహకులు ప్రత్యేకంగా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. దేశంలో ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకుండా దాతలు, స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాల్సిందిగా ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. తమ వంతు సహకారంగా అన్నార్థులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, గంగాపుత్ర యూత్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ కుమార్, సభ్యులు శ్యాంసుందర్, భవిష్, భరత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# కరోనా కట్టడికి పకడ్బందీ చర్యలు : కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ

నిర్మల్,ఏప్రిల్ 9త: కరోనా వైరస్ నివారణకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు నిర్మల్ జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూకీ తెలిపారు. నిర్మల్ పట్టణంలోని గుల్జార్ మార్కెట్ వద్ద పోలస్‌శాఖ ఆధ్వర్యంలో నేడు నిర్వహించిన ఆహార పంపిణీ, నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ మాట్లాడుతూ... జిల్లాలో 15 కతరోనా వైరస్ కేసులు నిర్ధారణ అయ్యాయన్నారు. వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, వైద్యాఆరోగ్యశాఖ, పోలీస్‌శాఖలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ప్రజలంతా ఇంట్లోనే ఉండాల్సిందిగా సూచించారు. అవసరార్థం బయటకు వస్తే సామాజిక దూరం తప్పనిసరిగా పాటించాలన్నారు. వైరస్ నిర్ధారణ ప్రాంతాల్లో 500 మీటర్ల వరకు ఎవరూ కూడా బయటకు వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

జిల్లా ఎస్పీ శశిధర్ రాజు మాట్లాడుతూ... జిల్లాలో కరోనా వైరస్ మూడవ దశకు వెళ్లకుండా ప్రతి ఒక్కరూ సామాజిక దూరం పాటించాలన్నారు. ఎవరూ కూడా నిర్లక్ష్యం చేయకుండా ఇంటి వద్దనే ఉండి ప్రభుత్వ సూచనలు పాటించాలన్నారు. లాక్‌డౌన్ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం బియ్యం, నగదు అందిస్తున్నట్లు తెలిపారు.

ఈ క్రమంలో భాగంగా మానవతా దృక్పథంతో పోలీస్‌శాఖ నిత్యావసర వస్తువులను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంద్రత్ ఈశ్వర్, డీఎస్పీ ఉపేందర్‌రెడ్డి, కౌన్సిలర్ తౌసిఫ్ ఉద్దీన్, మాజీ కౌన్సిలర్ రఫీ అమ్మద్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

# అకారణంగా రోడ్లపైకి వచ్చే వాహనదారులపై కేసులు నమోదు చేస్తాం

### లాక్‌డౌన్ అమలునుండి 5204వాహనాల స్వాధీనం
### కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరంనగర్,ఏప్రిల్ 9(నేటినిజం ప్రతినిది):కరోనా వైరస్‌వ్యాప్తి నేపథ్యంలో అమలవుతున్న లాక్‌డౌన్, రాత్రి వేళల్లో కర్ఫ్యూ నిబంధనలు కఠినతరంగా అమలుచేస్తూ పోలీస్‌శాఖ కమీషనరేట్‌వ్యాప్తంగా పకడ్భందీ చర్యలను తీసుకుంటున్నదని, అనవసరంగా రోడ్లపై వచ్చే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. ద్విచక్ర వాహనం పై ఒకరు, కార్లు, ఇతర వాహనాల్లో ఇద్దరు మాత్రమే నిత్యావసర వస్తువుల నిమిత్తం బయటకు రావాలని, మెడికల్‌షాపుల్లో మందుల కొనుగోలు,అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చేవారు అందుకు సంబంధించిన ఆధారాలను చూపాలని స్పష్టం చేశారు.

లాక్‌డౌన్ అమలులో భాగంగా సడలింపులు ఇచ్చిన సమయాల్లోనే నిత్యావసర వస్తువులు, మెడికల్ షాపుల్లో మందులకొనుగోలు కోసం రావాలన్నారు. నిత్యావసర వస్తువుల కొనుగోలు వద్ద సామాజికదూరం పాటించాలని తెలిపారు. సామాజికదూరం పాటించకుండా జనంగుంపులుగా ఉండే సూపర్‌మార్కెట్లు, కూరగాయల మార్కెట్లు, కిరాణం దుకాణాల వద్ద యజమానులు జనాలు సామాజికదూరం పాటించేలా చర్యలు తీసుకోవాలని లేనట్లయితే సదరు దుకాణాల వద్ద జమకూడిన ఉన్న ఫోటోలు,వీడియోలను తీసి వాటిని సాక్ష్యంగా స్వీకరించి కేసులను నమోదు చేయడంతోపాటు సదరు దుకాణాలను మూసివేస్తామని తెలిపారు. లాక్‌డౌన్ అమలు మార్చి 22నుండి ఈనెల 07వరకు అకారణంగా రోడ్లపైకి వచ్చిన 2564 వాహనదారులపై కేసులు నమోదు, వాహనాలను సీజ్‌చేయడంతోపాటు జరిమనాలు విధించడం జరిగిందని చెప్పారు. ఇందులో ద్విచక్ర వాహనాలు 2236, త్విచక్రవాహనాలు 257, చతుచక్రవాహనాలు 70, ఇతరవాహనాలు ఉన్నాయని,మరో 2640 వాహనదారులకు ఈ-చలాన్‌ద్వారా జరిమానాలు విధించడం జరిగిందని, మొత్తం వాహనాల సంఖ్య ఇప్పటి వరకు 5204కు చేరిందని వివరించారు.

అలాగే లాక్‌డౌన్ అమలులో భాగంగా నిబంధనలు ఉల్లఘించిన 10మందితోపాటు, హోంక్వారంటైన్/ఐసోలేషన్ నిబంధనలను అతిక్రమించిన 04గురిపై కేసులను నమోదుచేశామని పేర్కొన్నారు. కరోనా వైరస్ లక్షణాలు కలిగిఉన్నట్లు అనుమానాలు తలెత్తిన వారిని హోంక్వారంటైన్ చేయడంతోపాటు, వారి ఇళ్ళను జియోట్యాగింగ్ చేశామని తెలిపారు. జియోట్యాగింగ్ ద్వారా వారు బయటకు వెళ్ళినా వెంటనే సమాచారం నేరుగా కమాండ్‌కంట్రోల్‌నకు చేరుతుందని చెప్పారు. లాక్‌డౌన్ అమలులో భాగంగా సడిలింపులను ఇచ్చిన నిర్ణీత సమయాల్లోనే అవసరాల నిమిత్తం బయటకు రావాలని, పనిపూర్తయిన వెంటనే ఇళ్ళలోకి వెళ్ళి స్వీయనిర్భంధాన్ని పాటించాలని కోరారు. కరోనా వైరస్ వ్యాప్తి నిరోధించేందుకు సామాజికదూరం పాటించడంతోపాటు వైద్యుల సూచనలు, జాగ్రత్తలను పాటించాలని చెప్పారు.

# పాక్‌లో పెరుగుతున్న పాజిటివ్ కేసులు

### బాధితుల సంఖ్య 4,322కు చేరిక
### ఒక్కరోజే 248 పాజిటివ్ కేసులు నమోదు
### దేశంలో ఇప్పటి వరకు 60 మంది మృత్యువాత

ఇస్లామాబాద్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్..ప్రపంచదేశాలను వణికిస్తూ మృత్యు ఘంటికలను మోగిస్తుంది. పాకిస్తాన్‌లో గురువారం ఒక్కరోజే 248 పాజిటివ్ కేసులు నమోదు కావడంతో కోవిడ్ బాధితుల సంఖ్య 4,322కు చేరుకుంది. దేశంలో రెండువారాల పాక్షిక లాక్‌డౌన్ ఉన్నప్పటికీ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతుంది. జాతీయ ఆరోగ్య సేవల మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం..కరోనా కారణంగా దేశంలో 60 మంది మరణించగా, 572 మంది కోలుకున్నారు. ఇప్పటివరకు నమోదైన కేసుల్లో పంజాబ్‌లోనే కేసుల సంఖ్య అధికంగా ఉంది. పెరుగుతున్న కరోనా బాధితులకు చికిత్స అందించడానికి సరిపడా ఆసుపత్రులు కూడా లేవని బుధవారం ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలంతా స్వీయ నిర్బంధంలోనే ఉండి, ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అయితే సంపూర్ణ లాక్‌డౌన్ విధించకూడదనే తన నిర్ణయాన్ని మాత్రం సమర్థించుకున్నారు. దేశంలో 50 మిలియన్లకు పైగా దారిద్య్ర రేఖకు దిగువన ఉన్నారని, సంపూర్ణ లాక్‌డౌన్ అమలుచేస్తే వారంతా ఆకలితో చనిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలావుండగా, ప్రధాని గురువారం 'ఎహ్సస్ ఎమర్జెన్సీ క్యాష్ ప్రోగ్రాం' ను ప్రారంభించారు. దీని ద్వారా కరోనావైరస్ సంక్షోభంలో చిక్కుకున్న 12 మిలియన్ల పేద కుటుంబాలకు మొత్తం రూ.144 బిలియన్ల నగదు పంపిణీ కానుంది. బయోమెట్రిక్ వెరిఫికేషన్ తర్వాత వచ్చే రెండున్నర వారాల్లోనే పేద కుటుంబాలకు ఈ సహాయం అందనుంది.

# న్యూయార్క్‌లో శవాల దిబ్బ

న్యూయార్క్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి దెబ్బకు అగ్రరాజ్యం అమెరికా అతలాకుతలం అవుతోంది. ఇక అమెరికా ఆర్థిక రాజధాని న్యూయార్క్ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కరోనా బాధితులు పెరిగిపోవడంతో మిలటరీ వైద్యులు కూడా ప్రస్తుతం ఆసుపత్రుల్లో వైద్యం అందించాల్సిన పరిస్థితి వచ్చింది. 2011లో న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు చెందిన ట్విన్ టవర్స్‌పై అల్‌ఖైదా ఉగ్రవాదులు జరిపిన దాడిలో మృతుచెందిన వారి సంఖ్యను ఒక్క న్యూయార్క్‌లో కరోనా మృతుల సంఖ్య దాటిపోయింది. ఇప్పటి వరకు న్యూయార్క్ నగరంలోనే దాదాపు 1 లక్షా 50 వేల మంది కరోనా బారిన పడగా దాదాపు 6268 మంది మృతిచెందారు. 2011, సెంప్టెంబర్11 ఉగ్రదాడిలో మృతిచెందిన వారి సంఖ్య 2977 కాగా, ప్రస్తుతం అదే న్యూయార్క్ నగరంలో చోటుచేసుకున్న కరోనా మరణాలు రెట్టింపు కంటే అధికం అయ్యాయి. 'బ్రూక్లిన్ ఆసుపత్రి ప్రస్తుతం శవాల దిబ్బగా మారింది.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.